ప్రభాత jayabheridaily.com తెలుగు దినపత్రిక

# జయభేరి

ప్రజల పక్షాన అక్షర యజ్ఞం

సంపుటి : 01
సంచిక : 166
పేజీలు : 4
వెల : 4

మల్కాజిగిరి
బుధవారం, 09-10-2024

జయభేరి దినపత్రిక, జయభేరి ఛానల్ లో నిఖార్సైన జర్నలిస్టులుగా నిలబడాలను కుంటున్నారా?
ఆసక్తి కలిగిన యువతి యువకులకు అవకాశం
అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత
email: jayabherinews@gmail.com,
www.jayabheridaily.com
Call me: 9391 544 889

JB TV జయభేరి



2 లో

## ఇంద్రవెల్లి నుంచి రేవంత్ ప్రచారం

**జయభేరి, హైదరాబాద్, జనవరి 9**

తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో విజయం సాధించి ఊపు మీద ఉన్న కాంగ్రెస్ దృష్టి ఇప్పుడు లోక్సభ ఎన్నికలపై పెట్టింది. 17 సీట్లకు గానీ కచ్చితంగా 12 ప్లస్ విజయం సాధించాలని లక్ష్యంగా పెట్టుకొని వ్యూహాలు రచిస్తోంది. ఈ మేరకు పీసీసీ చీఫ్, ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి నేతలకు దిశానిర్దేశం చేశారు. ఎమ్మెల్యేలు, మంత్రుతో సీఎం రేవంత్ రెడ్డి సమావేశమయ్యారు. లోక్సభ ఎన్నికలపై చర్చించారు. కచ్చితంగా వచ్చే ఎన్నికల్లో 12 ప్లస్ సీట్లు కైవశం చేసుకునేలా నేతలు పని చేయాలని సూచించారు. క్షేత్రస్థాయిలో




# గోద్రెజ్ అగ్రోవెట్ కంపెనీతో సీఎం రేవంత్ చర్చలు

**జయభేరి, హైదరాబాద్**

గోద్రెజ్ అగ్రోవెట్ కంపెనీ ప్రతినిధి బృందం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో భేటీ అయింది. తెలంగాణలో ఇప్పటికే ఈ కంపెనీ పలు వ్యాపారాలు నిర్వహిస్తోంది. వంట నూనెలు, డెయిరీ, అగ్రో, వెటర్నరీ సర్వీసెస్, అగ్రో కెమికల్స్, పశువుల దాణా, వెటర్నరీ సర్వీసెస్ రంగాల్లో బిజినెస్ కొనసాగిస్తోంది. మలేషియాకు చెందిన సిమ్ డార్బీ కంపెనీతో కలిసి ఖమ్మం జిల్లాలో ఇంటిగ్రేటెడ్ ఆయిల్ పామ్ ప్రాసెసింగ్ కాంప్లెక్స్ ను ఈ కంపెనీ ఏర్పాటు చేస్తోంది. మంగళవారం సెక్రెటేరియట్లో గోద్రెజ్ అగ్రోవెట్ కంపెనీ మేనేజింగ్ డైరెక్టర్ బలరాం సింగ్ యాదవ్ తో పాటు కంపెనీ ప్రతినిధులు రాష్ట్ర ముఖ్యమంత్రి తో చర్చలు జరిపారు. తెలంగాణలో రియల్ ఎస్టేట్, ఫర్నీచర్, కన్స్యూమర్ గూడ్స్ రంగాల్లో ఉన్న అపారమైన అవకాశాలను పరిశీలించాలని ముఖ్యమంత్రి కంపెనీ ప్రతినిధులకు సూచించారు. ఇప్పటికే కంపెనీ చేపట్టిన ఆయిల్ పామ్, డెయిరీ బిజినెస్ ను మరింత విస్తరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సంపూర్ణ సహకారం అందిస్తుందని హామీ ఇచ్చారు. కార్పొరేట్ సామాజిక బాధ్యతలో భాగంగా స్కిల్ డెవలప్మెంట్ ను ప్రోత్సహించాలని కంపెనీ ప్రతినిధులకు ఆయన సూచించారు. ఈ సమావేశంలో ముఖ్యమంత్రితో పాటు ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారితో పాటు సంబంధిత శాఖ అధికారులు పాల్గొన్నారు.




## ఓటమిని సమీక్షించుకుందాం

**జయభేరి, హైదరాబాద్ :**

ఖమ్మం పార్లమెంట్ నియోజక వర్గస్థాయి సమావేశం తెలంగాణ భవన్ లో జరిగింది. సమావేశంలో బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మాట్లాడుతూ... ఖమ్మం వంటి ఒకటి రెండు జిల్లాల్లో తప్పితే ఎన్నికల్లో ప్రజలు బిఆర్ఎస్ పార్టీ ని పూర్తిగా తిరస్కరించలేదు అనడానికి మనం సాధించిన ఫలితాలే నిదర్శనం. 39 ఎమ్మెల్యే సీట్లను గెలవడం తో పాటు 11 స్థానాలు అత్యల్ప మెజారిటీ తో చేజారిపోయాయి. ఇంకా కొన్ని చోట్ల మరికొన్ని కారణాలచేత కోల్పోయాం. ప్రజల్లో ఉన్న అసంతృప్తికి కారణాలు చర్చించుకుని సమీక్షించుకుని ముందుకు సాగుదామని అన్నారు. ఇప్పటికీ జరిగిన సమావేశాల్లో ఆత్మవిమర్శ జరిగిన సంగతి తెలిసిందే. ఖమ్మం సమీక్ష 7 వది. రాష్ట్రం లో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటై నెలదాటింది. వచ్చిన తెల్లారినించే మా వాగ్దానాలు అమలు చేస్తామని ప్రకటించిన కాంగ్రెస్ పార్టీ ఎస్సీ ఎస్టీ బీసీ ఇతర వర్గాలకు ఇచ్చిన హామీల అమలులో కాలాయపన దిశగా అడుగులేస్తున్నదని ఆ పార్టీ నెల రోజుల పోకడ స్పష్టమౌతున్నది. వాగ్దానం చేసిన దానికి భిన్నంగా

> 39 ఎమ్మెల్యే సీట్లను గెలవడం తో పాటు 11 స్థానాలు అత్యల్ప మెజారిటీ తో చేజారిపోయాయి. ఇంకా కొన్ని చోట్ల మరికొన్ని కారణాలచేత కోల్పోయాం. ప్రజల్లో ఉన్న అసంతృప్తికి కారణాలు చర్చించుకుని సమీక్షించుకుని ముందుకు సాగుదామని అన్నారు. ఇప్పటికీ జరిగిన సమావేశాల్లో ఆత్మవిమర్శ జరిగిన సంగతి తెలిసిందే. ఖమ్మం సమీక్ష 7 వది. రాష్ట్రం లో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటై నెలదాటింది.

2 లో



2 లో

## బరిలో కవిత ఉంటారా.. లేదా...

**జయభేరి, నిజామాబాద్, జనవరి 9:**

బీఆర్ఎస్లో లోక్సభ నియోజకవర్గాల వారీగా సమీక్షలు నిర్వహిస్తున్నారు. కేటీఆర్ ఆధ్యక్షతన జరుగుతున్న ఈ సమావేశాల్లో అభ్యర్థులపై సూచన ప్రాయంగా సంకేతాలు ఇస్తున్నారు. జహీరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గంపై చర్చ జరిగినప్పుడు.. వ్యతిరేకత ఉన్న ఎమ్మెల్యేలను మార్చకపోవడం వల్లనే సమస్య వచ్చిందని.. ఈ సారి అలాంటి తప్పు చేయబోమన్నారు. రెండు సార్లు గెలిచిన ఎంపీ బీబీ



2 లో

## దుమ్ము రేపుతున్న దేవర టీజర్

**జయభేరి, హైదరాబాద్, జనవరి 9:**

యంగ్ డైరెక్టర్ ఎన్టీఆర్ నటిస్తున్న నయా మూవీ దేవర. ఆర్ఆర్ఆర్ సినిమా తర్వాత ఎన్టీఆర్ క్రేజ్ విపరీతంగా పెరిగిపోయింది. ఆర్ఆర్ఆర్ లాంటి భారీ పాన్ ఇండియా హిట్ తర్వాత ఎన్టీఆర్ ఎలాంటి సినిమాతో వస్తాడో చూడాలని అభిమానులంతా ఈగర్ గా ఎదురు చూస్తున్నారు. ఎన్టీఆర్ కొరటాల శివ దర్శకత్వంలో సినిమా చేస్తున్న విషయం తెలిసిందే. దేవర అనే పవర్ ఫుల్ టైటిల్ తో వస్తున్న ఈ సినిమా షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. దేవర

## వరంగల్.. ఎవరు ఫుల్ మంటారో...




**జయభేరి, వరంగల్, జనవరి 9:**

రాష్ట్రంలో అధికారాన్ని చేజిక్కించుకున్న హస్తం పార్టీ హవా కొనసాగుతుందా? పోరాటాల పుటి గడ్డ వరంగల్ లో బ్రేకులు పడ్డ కారు ముందుకు కదులుతుందా అనే సందేహాలు ఎన్నో ఉన్నాయి. ఈ పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్కు కలిసొస్తుందా? అనేది ఆసక్తిగా మారింది. తెలంగాణలో వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గానికి ప్రత్యేక స్థానం ఉంది. టీఆర్ఎస్ ఆవిర్భావం నుంచి పార్టీకి పెట్టని కోటగా ఉంది. 2009లో ఎస్సీ రిజర్వ్డ్ అయిన వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గానికి 3 సార్లు ఎన్నికలు జరిగాయి. 2009 కాంగ్రెస్, 2014, 2019లో టీఆర్ఎస్ భారీ మెజారిటీతో విజయం సాధించాయి. 2024 లో మరో మూడు నెలలో మిగతా 2 లో



## ఉచిత ప్రయాణం ఎఫెక్ట్

### దేవాలయాలలో మహిళల సందడి

**జయభేరి, హైదరాబాద్ :**

తెలంగాణ రాష్ట్రంలో మహాలక్ష్మి పథకం ఎఫెక్ట్తో ఉమ్మడి జిల్లాలో ప్రయాణికుల సంఖ్య రెట్టింప య్యింది. యాదగిరిగుట్టతో పాటు పలు క్షేత్రాలకు మహిళ భక్తుల తాకిడి భారీగా పెరిగింది. పర్యాటక ప్రాంతాలకూ జనం పోటెత్తుతున్నారు. ఆర్టీసీ మాత్రం ప్యాసింజర్ల రద్దీకి అనుగుణంగా బస్సులు నడుపడంలేదు. దీంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రద్దీకి అనుగుణంగా బస్సులు పెంచాలని ప్యాసింజర్లు విజ్ఞప్తి చేస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ఆరు గ్యారెంటీలను అమలు చేస్తామని హామీ ఇచ్చింది. ఇందులో భాగంగా మహాలక్ష్మి పథకం కింద మహిళలకు బస్సుల్లో ఉచిత మిగతా 2 లో

## టైమ్ స్క్వేర్ లో రామమందిరం నమూనా




**జయభేరి, న్యూయార్క్, జనవరి 9:**

జనవరి 22వ తేదీన అయోధ్యలో రామమందిర ప్రారంభోత్సవం కోసం దేశం మొత్తం ఆసక్తిగా ఎదురుచూస్తోంది. ఈ కార్యక్రమానికి రామజన్మభూమి ట్రస్ట్ ఇప్పటికే అన్ని ఏర్పాట్లు చేసింది. విదేశాల్లో ఉన్న రామ భక్తులు, భారతీయులు సైతం ఈ శుభ ఘట్టాన్ని చూసేందుకు ఎదురుచూస్తున్నారు. జనవరి 22న అయోధ్య రామమందిర ప్రారంభోత్సవం భారతదేశంలోని అనేక ప్రాంతాల్లో ప్రత్యక్ష ప్రసారం చేయనున్నారు. అయితే ఇప్పుడు ఈ కార్యక్రమం విదేశాల్లో కూడా ప్రత్యక్ష ప్రసారం కానుంది.జనవరి మిగతా 2 లో

## అయోధ్య నిర్మాణంతో ఎల్ అండ్ టీ దిశ



**జయభేరి, ముంబై, జనవరి 9:**

ఒకటి కాదు రెండు కాదు దాదాపు 500 సంవత్సరాల నిరీక్షణ. చాలా ప్రభుత్వాలు మారాయి. కోర్టుల్లో ఏళ్ళకొద్దీ కేసులు నడిచాయి. చివరికి రాముడు జన్మించిన భూమిలో రామ మందిర నిర్మాణానికి అడుగులు పడ్డాయి. ఫలితంగా వందల ఏళ్ల ప్రజల చిరకాల వాంఛ నెరవేరింది. అయితే ఈ రామ మందిరం నిర్మాణం కోసం జాతి యావత్తు మొత్తం ముందుకు వచ్చింది. మతాలతో సంబంధం లేకుండా రామ మందిర నిర్మాణం కోసం విరాళం ఇచ్చింది. ఏ ప్రభుత్వం ప్రమేయం లేకుండానే మిగతా 2 లో

## ఇక తగ్గనున్న పుస్తకాల బరువు



**జయభేరి, హైదరాబాద్, జనవరి9:**

ఇకపై పాఠశాలలకు వెళ్లడం విద్యార్థులకు భారం కాదు. వచ్చే విద్యా సంవత్సరం నుంచి విద్యార్థుల బ్యాగుల మోత కనీసం 25 శాతం మేర తేలికకానుంది. ఎదుగుతున్న పిల్లలు బరువైన స్కూల్ బ్యాగులను భుజాలపై మోయలేక ఇబ్బంది పడుతున్నారని వస్తున్న ఆందోళనలపై పాఠశాల విద్యాశాఖ స్పందించింది. బ్యాగుల భారాన్ని తగ్గించేందుకు పాఠ్య పుస్తకాలలోని కాగితపు మందాన్ని తగ్గించాలని విద్యాశాఖ నిర్ణయించింది. పాఠ్యపుస్తకాల పేపర్ మందం చదరపు మీటరుకు 90 గ్రాముల (GSM) నుంచి మిగతా 2 లో

## తగ్గిన చికెన్ ధరలు



**జయభేరి, హైదరాబాద్, జనవరి 9:**

మార్కెట్లో ధరలు మండిపోతున్నాయి.. బియ్యం నుంచి పప్పుల వరకు.. కూరగాయల నుంచి నాన్ వెజ్ వరకు.. అన్ని ధరలు విపరీతంగా పెరిగాయి.. ఇటీవల చికెన్ రేటుకు ఒక్కసారిగా రెక్కలొచ్చాయి. కిలో రూ.250 వరకు చేరింది. కార్తీకమాసం ముగిసిన తర్వాత చికెన్ రేటు గణనీయంగా పెరుగుతూ వచ్చింది.. రూ.150 రూపాయల ఉన్న కిలో చికెన్ ధర ఒక్కసారిగా 250కి చేరింది.. న్యూఇయర్ వేళ కూడా రేట్లు భారీగా పెరిగాయి. ఆ తర్వాత చికెన్ ధరలు స్వల్పంగా తగ్గుతూ వచ్చాయి. డిమాండ్ పెరగడం, ఉత్పత్తి తగ్గడం లాంటి పరిణామాలతో రేట్లు పెరిగాయి.. అంతేకా మిగతా 2 లో

jayabheridaily.com
ప్రభాత జయభేరి

▶▶ మొదటిపేజీ తరువాయి

## ఎవరు ఘల్ మంటారో...

జరగబోతున్న పార్లమెంట్ ఎన్నికల్లో త్రిముఖ పోటీ తప్పేలా లేదు. రాష్ట్రంలో అధికారాన్ని చేజిక్కించుకున్న కాంగ్రెస్ గెలుపు ధీమాతో ఉండగా.. బీఆర్ఎస్ అసెంబ్లీ ఎన్నికల ఓటమితో దిద్దుబాటు చర్యలతో సత్తా చాటడం కోసం ప్రయత్నాలు చేస్తుంది. ఇక కాషాయదళం ఈసారి వరంగల్ పార్లమెంట్ లో బాగా వేయాలని యోచిస్తుంది. అయితే పార్లమెంటు ఎన్నికల్లో మూడు పార్టీలు ప్రతిష్టాత్మకంగా తీసుకోవడంతో ఇంచార్జి లను సైతం నియమించింది. కాంగ్రెస్ పార్టీ వరంగల్ పార్లమెంటు నియోజక ఇన్చార్జిగా మంత్రి కొండా సురేఖను, బీజేపీ వరంగల్ పార్లమెంటరీ నియోజకవర్గం ఇంఛార్జిగా గరికపాటి మోహన్ రావును నియమించగా.. టీఆర్ఎస్ పార్టీ వెయిటింగ్ లో ఉంది. ఏదేమైనా ఈసారి మూడు పార్టీలు ఢీ అంటే ఢీ అనను న్నాయి.వరంగల్ పార్లమెంటు నియోజకవర్గ పరిధిలోకి ఏడు అసెంబ్లీ నియోజకవర్గం వస్తాయి. వాటిలో భూపాలపల్లి, పరకాల, పాలకుర్తి, స్టేషన్ ఘన్పూర్, వరంగల్ పశ్చిమ, వరంగల్ తూర్పు, వర్ధన్నపేట నియోజకవర్గం అయితే ఇందులో స్టేషన్ఘన్పూర్ మినహా మిగతా ఆరు నియోజకవర్గాల్లో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలు ప్రాతినిధ్యం వహిస్తున్నారు. మూడు పార్టీల నుంచి ఎంపీ సీటు కోసం ముగ్గురు నుంచి నలుగురు పోటీ పడుతున్నారు. బీజేపి 2019 ఎన్నిక్షల్లో అభ్యర్థులు లేక స్థానికేతర్లను తీసుకువచ్చింది. ఈ సారి అభ్యర్టులు ఉన్న బలమైన వ్యక్తి కోణంలో స్థానికేతరున్ని తీసుకువచ్చే ప్రయత్నాలు చేస్తుంది. అయితే కాంగ్రెస్ పార్టీలోకి టీఆర్ఎస్ పార్టీ స్థానిక సంస్థల ప్రతినిధుల వలస లు ఎక్కువ కావడంతో పాటు పాటు వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గం లోని భూపాల్ పల్లి పాలకుర్తి నియోజకవర్గం గెలువగా వరంగల్ తూర్పు వరంగల్ పశ్చిమ నియోజకవర్గాల్లో కూడా అత్యధిక మెజార్టీ రావడం కాంగ్రెస్ పార్టీకి కలిసి వచ్చే అంశాలుగా చెప్పవచ్చు. ఇక ఉద్యపార్టీగా టీఆర్ఎస్ స్థాపించిన నాట్ నుండి వరంగల్ ఎంపీ స్థానాన్ని గులాబీ పార్టీ కైవసం చేసుకుంటూ వస్తుంది అయితే ఈసారి అసెంబ్లీ ఎన్నికల్లో టిఆర్ఎస్ అధికారానికి దూరం అవడంతో పాటు పార్లమెంట్ నియోజకవర్గం లోని ఒక్క నియోజకవర్గ అమ్మినహ మిగతా నియోజకవర్గాలన్నీ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలు గెలవడంతో ఆ పార్టీకి కష్ట కాలంగానే చెప్పవచ్చు. అయితే ఉద్యమ కాలం నుండి ఉద్యమకారులతో పాటు ప్రజలు తమకు అండగాలి సార్ అని ఈసారి కూడా ఎంపీ సీటు గులాబీ పార్టీదే అనే ధీమాలో ఆ పార్టీ నేతలు ఉన్నారు. బిజెపి అసెంబ్లీ ఎన్నికల్లో సత్తా చాటలేకపోయింది. అయితే జాతీయ రాజకీయాల్లో బిజెపి ఉండడమే శ్రేయస్కరమని ప్రజలు కోరుకుంటున్నారని ఎంపీ ఎన్నికల్లో బిజెపికి కలిసివచ్చే అంశంగా చెప్పుకుంటున్నారు. ఈ నియోజకవర్గంలో ఉద్యమం కాలం నుంచి టీఆర్ఎస్ పార్టీ వరంగల్ ఎంపీ స్థానాన్ని గెలుచుకుంది. నియోజకవర్గ చరిత్రను చూసినట్లయితే ఎక్కువసార్లు కాంగ్రెస్ పార్టీ గెలిచింది. ఆ తర్వాత టీడీపీ అత్యధిక స్థానాలు గెలిచింది. 1957 నుంచి 2009 వరకు హనుమకొండ పార్లమెంట్ జనరల్ స్థానంగా ఉంది. 2009 తరువాత వరంగల్ నియోజకవర్గంగా మారి ఎస్సీ రిజర్వుడ్ అయింది.

## ఉచిత ప్రయాణం ఎఫెక్ట్

ప్రయాణం అమల్లోకి తీసుకొచ్చింది. పల్లెవెలుగు, ఎక్స్ప్రెస్ బస్సుల్లో ఆధార్ కార్డుతో పాటు పలు గుర్తింపు కార్డులను చూపిస్తూ ఉచితంగా రవాణా చేస్తున్నారు. దాంతో ఒక్కసారిగా జిల్లాలో ప్రయాణికుల తాకిడి పెరిగింది. మహిళలు పుణ్యక్షేత్రాలను దర్శిస్తున్నారు. స్థానికంగా ఉన్న మహిళలంతా ఒక టీముగా ఏర్పడి ఆలయా లకు క్యూ కడుతున్నారు. రెండో తిరుపతిగా ప్రసిద్ధి పొందిన దివ్య క్షేత్రం యాదగిరి గుట్టను అద్భుతంగా తీర్చిదిద్దడంతో స్వామి వారిని దర్శించేం దుకు తండోపతండాలుగా మహిళ భక్తులు తరలివస్తున్నారు. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి పెద్ద ఎత్తున వస్తున్నారు. యాదగిరి గుట్టతోపాటు తెలంగాణ రాష్ట్రంలోని ఆలయాలు, పర్యాటక ప్రాంతాలు జనంతో కిటకిటలాడు తున్నాయి. ఆర్టీసీ కొత్త బస్సులను కొనుగోలు చేస్తున్నా జిల్లాకు ఎన్ని వస్తాయో చూడాలి మరీ. రద్దీ కారణంగా పురుషులు పిల్లలు, వృద్ధులు బస్సుల్లో నిల్చొని ప్రయాణించక తప్పడం లేదు.

## ఓటమిని సమీక్షించుకుందాం

కాంగ్రేస్ ప్రభుత్వం వ్యవహరించడం పట్ల ప్రజల్లో అసహనం ప్రారంభమైంది. ఇదిలాగే కొనసాగే పరిస్థితి ఉన్నది. ప్రజల విశ్వాసాన్ని స్వల్పకాలం లో కోల్పోయే లక్షణం కాంగ్రేస్ పార్టీ సొంతం. గత చరిత్రను పరిశీలిస్తే అర్థమయ్యేది కూడా అదేనని అన్నారు. 1983 లో ఎన్టీఆర్ టీడీపీ స్థాపించిన అనంతర రాజకీయపరిణామాలను గమనిస్తే ఈ విషయం అర్థమౌతుంది. 1989 అసెంబ్లీ ఎన్నికల్లో టీడీపీ పిని తిరస్కరించి కాంగ్రేస్ గెలిపించిన ప్రజలు కేవలం ఏడాదిన్నర స్వల్పకాలంలోనే కాంగ్రేస్ పార్టీ మీద విశ్వాసాన్ని కోల్పోయారు. ప్రజా విశ్వాసం కోల్పోయిన కాంగ్రేస్ పార్టీ అనంతరం జరిగిన నాటి లోకసభ ఎన్నికల్లో ఘోర పరాజయం పాలయ్యింది. ఆ ఎన్నికల్లో అదే ప్రజలు టీడీపీ ని తిరిగి భారీ మెజారిటీ తో గెలిపించిన సంగతి తెలిసిందే. ఈ వాస్తవం మనం మరువగూడదు. ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను నిలుపుకునే నిజాయితీ చిత్తశుద్ధి కాంగ్రేస్ పార్టీ కి వుండదు అనేది గత నెల రోజుల ఎన్నికల అనంతర పరిణామాలను పరిశీలిస్తే మరోసారి రుజువైంది. ప్రజలకిచ్చిన వాగ్దానాల అమలుకోసం కాంగ్రేస్ పార్టీ మీద వత్తిడితెస్తూ తెలంగాణ ప్రజలకోసం బిఆర్ఎస్ పార్టీ పోరాడుతుంది. .ఈ దిశగా మనందరం కార్యోన్ముఖులం కావాల్సి వుంటుందని అన్నారు. మాజీ స్పీకర్ పోచారం శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ ఖమ్మం జిల్లాలో నాయకుల మధ్య విబేధాలు ఎక్కువ అయినాయి అందుకే మనం అత్యధిక స్థానాలు ఓడి పోయాము. ఇక నుండీ వర్గ విభేదాలు పక్కన పెట్టి రాబోయే పార్లమెంట్ ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకోండి. లేకపోతే పార్టీకి మరింత నష్టం వాటిల్లుతుందని అన్నారు.

## తగ్గిన చికెన్ ధరలు

కుండా కోడిగుడ్ల రేట్లు కూడా భారీగా పెరిగాయి. ఒక్కో గుడ్డు బహిరంగ మార్కెట్ లో ఏడు రూపాయల నుంచి 8 రూపాయలుగా ఉంది. దీంతో మాంసం కొనలేక, గుడ్లు తినలేక మాంసం ప్రియులు చాలా ఇబ్బందులు పడ్డారు.ఈ తరుణంలో మాంసం ప్రియులకు అదిరిపోయే శుభవార్త.. ఎందుకంటే పెరిగిన చికెన్ ధరలు మళ్లీ భారీగా తగ్గాయి. మొన్నటి వరకు భారీగా పెరిగిన చికెన్ ధరలు తగ్గాయి. ఇటీవల రూ. 250 పలికిన చికెన్ ఇప్పుడు.. రూ.150 కి పడిపోయింది. ప్రస్తుతం మార్కెట్ లో కిలో స్కిన్ లెస్ చికెన్ రూ. 150 - 160 విక్రయిస్తున్నారు. విత్ స్కిన్ రూ.120130 వరకు ఉంది. అయితే, డిమాండ్ కంటే సప్లయ్ ఎక్కువగా ఉండటంతో ధర తగ్గినట్లు షాపుల యజమానులు పేర్కొంటున్నారు. తగ్గిన చికెన్ ధరలు సంక్రాంతి వరకు ఇలానే కొనసాగితే పండగ సీజన్లో భారీ విక్రయాలు జరిగే అవకాశం ఉందని వ్యాపారులు అంచనా వేస్తున్నారు. అయితే, కోడి ధరలు మాత్రం అలానే కొనసాగుతున్నాయి. ఒక్కో గుడ్డు మార్కెట్ లో 6 నుంచి 7రూపాయలు పలుకుతోంది.ఇదిలాఉంటే.. కూరగాయలు ధరలు మాత్రం షాకిస్తున్నాయి. ఇటీవల భారీగా పెరిగిన కూరగాయల ధరలు.. అలానే కొనసాగుతున్నాయి. ప్రస్తుతం కేజీ టమాట రూ.30 గా ఉంది.. అన్ని రకాల కూరగాయల ధరలు.. 40పైగానే పలుకుతున్నాయి.

## ఇక తగ్గనున్న పుస్తకాల బరువు

70 GMSకి తగ్గించాలని నిర్ణయించింది. ఫలితంగా పుస్తకాల బరువు 25 నుంచి 30 శాతానికి తగ్గి స్కూల్ బ్యాగ్ల బరువు తేలికవుతాయి.ప్రస్తుతం 4.5 కిలోల బరువున్న పదవ తరగతి పాఠ్యపుస్తకాలు పేపర్ మందం తగ్గిన తర్వాత ఒక కిలో మేర తగ్గుతాయని ప్రాథమిక అంచన. పిల్లలపై భారాన్ని తగ్గించడమే కాకుండా, ప్రస్తుతం ముడి పేపర్ సేకరణ 11,000 టన్నుల నుంచి 8,000 టన్నులకు తగ్గనుంది. దీంతో కాగితం కొనుగోళ్లపై విద్యాశాఖ పెద్ద మొత్తంలో ఆదా చేసేందుకు అవకాశం కలిగింది. దీని వల్ల విద్యాశాఖకు రూ. 30 నుంచి రూ. 40 కోట్లు ఆదా అవ్వనుంది. 202324 విద్యా సంవత్సరంలో ప్రభుత్వ, స్థానిక సంస్థల పాఠశాలల విద్యార్థులకు ఉచిత పాఠ్యపుస్తకాలను అందించడానికి విద్యాశాఖ రూ.150 కోట్లు ఖర్చు చేసింది.2024 - 25 విద్యా సంవత్సరంలో ప్రభుత్వ, స్థానిక సంస్థల పాఠశాలల్లోని 24.66 లక్షల మంది విద్యార్థులకు ఉచిత కాంపోనెంట్ కింద 2 కోట్ల పాఠ్యపుస్తకాలు అందించనున్నారు. స్కూల్ బ్యాగ్ లోడ్, ఖర్చు తగ్గించేందుకు ఈ ప్రతిపాదన రాష్ట్ర ప్రభుత్వ ఎదుట ఉంచినట్లు ఓ అధికారి తెలిపారు. ప్రభుత్వం అనుమతి తెలిపితే విద్యార్థుల పాఠ్యపుస్తకాల బరువు తగ్గుతుందని, పర్యావరణానికి ఇది మేలు చేస్తుందని అన్నారు. టన్నుల కొద్దీ ముడి కాగితపు పదార్థాల వినియోగాన్ని తగ్గించడం ద్వారా పర్యావరణంపై ఇది ప్రతికూల ప్రభావాన్ని కూడా చూపుతుందని అన్నారు.

# 22 పార్లమెంట్ ఎన్నికలపై కాంగ్రెస్ గురి

జయభేరి, హైదరాబాద్, జనవరి 9:

అసెంబ్లీ ఎన్నికల్లో గెలిచిన కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ ఎన్నికల్లోనూ అత్యధిక సీట్లు గెల్చుకునేందుకు పట్టుదలగా ప్రయత్నిస్తోంది. ఇందులో భాగంగా.. కొత్తగా ఇంచార్జుల్ని నియమించారు. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడంతో.. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో ఇక్కడ అత్యధిక పార్లమెంట్ స్థానాల్లో విజయం సాధించాలని ఆ పార్టీ అధిష్టానం భావిస్తోంది. ఇప్పటికే తెలంగాణ ప్రదేశ్ ఎలక్షన్ కమిటీ నియమించింది. తెలంగాణ ప్రదేశ్ ఎలక్షన్ కమిటీ చైర్మన్ గా సీఎం రేవంత్ రెడ్డిని అధిష్టానం నియమించింది. ఈ కమిలో రేవంత్ రెడ్డితో పాటు మొత్తం 25 మంది ఉన్నారు. మరో ముగ్గురు ఎక్స్ అఫీషియో సభ్యులు ఉన్నారు. తాజాగా పార్లమెంట్ నియోజకవర్గాల వారిగా కోఆర్డినేటర్లను కాంగ్రెస్ అధిష్టానం నియమించింది.

తెలంగాణలో 17 పార్లమెంట్ స్థానాలకు ఏఐసీసీ నియమించిన కోఆర్డినేటర్లు వీరే

అదిలాబాద్ (ఎస్టీ) - డి. అనసూయ (సీతక్క)
పెద్దపల్లి (ఎస్సీ) - డి. శ్రీధర్ బాబు
కరీంనగర్ - పొన్నం ప్రభాకర్
నిజామాబాద్ - టి. జీవన్ రెడ్డి
జహీరాబాద్ - పి. సుదర్శన్ రెడ్డి
మెదక్ - దామోదర్ రాజనర్సింహా
మల్కాజిగిరి - తుమ్మల నాగేశ్వరరావు
సికింద్రాబాద్ - మల్లు భట్టి విక్రమార్క
హైదరాబాద్ - మల్లు భట్టి విక్రమార్క
చేవెళ్ల - రేవంత్ రెడ్డి
మహబూబ్ నగర్ - రేవంత్ రెడ్డి
నాగర్ కర్నూల్ (ఎస్సీ) - జూపల్లి కృష్ణారావు
నల్గొండ - ఉత్తమ్ కుమార్ రెడ్డి
భువనగిరి - కోమిరెడ్డి వెంకట్ రెడ్డి
వరంగల్ (ఎస్సీ) - కొండా సురేఖ



మహబూబాబాద్ (ఎస్టీ) - పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి
ఖమ్మం - పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

లోక్సభ ఎన్నికల కోసం సమాయత్తం అవుతున్న కాంగ్రెస్ పార్టీ.. క్లస్టర్ల వారీగా స్క్రీనింగ్ కమిటీలను ఏర్పాటు చేసింది. దేశంలోని రాష్ట్రాలు/యూటీలను 5 క్లస్టర్లుగా విభజించి.. కమిటీలను నియమించింది. శుక్రవారం ఈ మేరకు కాంగ్రెస్ నేషనల్ జనరల్ సెక్రటరీ కేసీ వేణుగోపాల్ ఓ ప్రకటన రిలీజ్ చేశారు. తెలంగాణతో పాటు సౌతిండియాలోని కర్నాటక, తమిళనాడు, కేరళ, లక్ష్యద్వీప్, పుదుచ్చేరిలను క్లస్టర్-1లో చేర్చిందిపార్టీలోని సీనియర్ నేతలతో పాటు మంత్రులను, నేతలను సమన్వయం చేసుకునేలా త్వరలోనే ప్రత్యేక కమిటీలను ఏర్పాటు చేయనున్నారు. త్వరలో లోక్సభ నియోజకవర్గ స్థాయి సమావేశాలు నిర్వహించనున్నారు.

ఏఐసీసీ అగ్రనేతలతోపాటు టీపీసీసీ అధ్యక్షుడు, ముఖ్యమంత్రి ఎ.రేవంత్రెడ్డి మంత్రులు, పార్టీలోని ముఖ్యనేతలతో సమావేశమై వ్యూహాలపై చర్చించనున్నారు. లోక్సభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల ఎంపికపై అధిష్ఠానం కసరత్తు చేస్తోంది. ఈ మేరకు పార్టీ సీనియర్ నేతలతో సమావేశాన్ని కూడా నిర్వహించింది. ఈ ఎన్నికల్లో అభ్యర్థులను ఎవరిని బరిలో దింపాలనే అంశంపైనే ప్రధానంగా చర్చ జరిగినట్టుగా సమాచారం. అయితే ఇటీవల జరిగిన శాసనసభ ఎన్నికల్లో ఎమ్మెల్యే టికెట్ త్యాగం చేసిన వారికే తొలి ప్రాధాన్యం ఇవ్వాలని నిర్ణయానికి వచ్చినట్టు సమాచారం. అయితే ఎమ్మెల్యే టికెట్ కోసం రెండు లోక్సభ నియోజకవర్గాల పరిధిలోని 14 అసెంబ్లీ నియోజకవర్గాల్లో చాలామంది సీనియర్ నేతలు ఆశావహులుగా ఉన్నారు.

# లక్షాలాదీ కుటుంబాలను రొడ్డున పడివేసిందీ కెంద్రం ప్రభుత్వం

- కెంద్రం (బి జె పి) ప్రభుత్వం తీసుకవచ్చిన, భారతీయ న్యాయసంహీత, 106/2 హిట్ అండ్ డ్రైవ్ చట్టా రద్దుచెయాలీ
- తెలంగాణ ప్రగతిశీల అటో&మొటారువర్కర్సు యూనియన్ ఐ ఎఫ్ టి యూ

జయభేరి, ఇల్లందు :

ఇటివల కెంద్రంలొని బిజెపి గవర్నమెంట్ మొటారు రంగంపై కక్షగట్టి లారీలనే జీవానాదరంగా నమ్ముకొని జీవిస్తున్న లక్షాలాదీ మందికుటుంబాలను, రొడ్డున పడివేసిందీ, బహుళజాతి కంపినీలైన అదానీ అంబానీలకు తక్కువదరకె రవాణా ఒప్పందం చేసుకొని, వారీకి కొట్లాదిరూపాయలు, లాబాలువచ్చేవిదంగా, సరుకు రవాణా చేయడంవలన, మరొపక్క విపరీతమైన డిజిల్ టొల్గెట్లు ఇన్సూరెన్సు టైర్లు విడిబాగాల ధరలుపెరగడం వలన, కిరాయి లు మాత్రము పెరగపొవడం వలన, లారీలు తిప్పలేక పైనాన్సులు కట్టలేక అనేకమంది లారీయజమానులు నిత్యం జరుగుతున్న ఆత్మహత్యలు ఒకపక్కజరుగుతుంటే రవాణరంగం దివాళతీసింది.



అసలు ప్రమాదాలకు ముఖ్యకారణం కెంద్రరాష్ట ప్రభుత్వ వైపల్యాలే మూలకారనం, తనతప్పులను కప్పిపుచ్చుకునెందుకే డ్రైవర్లు దొషిగాసూపించే కుట్రలొబాగమే నలబై లెబర్ కొడ్లను, నాలుగు చట్టాలగామార్చీ కార్మీకహక్కులను హరించే కుట్రలు భాగమే 102/2 హిట్ & రన్ చట్టం అమలుకు కారణం, ఈరొజు డ్రైవర్లు చాలీచాలని జీతాలతొ లారీలనే నమ్ముకొని వాటినే జీవానాదరంగా జీవించే లక్షలాదిమంది లారీ డ్రైవర్ల జీవీతాలమీదా కెంద్రపభుత్వం నూతనంగా తీసుకవచ్చిన 106/2 హిట్ & రన్ చట్టం వలన దేశవ్యాప్తంగా లక్షాలాదీ కుటుంబాలు రొడ్డు పడేప్రమాదం ఉంది, కెంద్రరాష్ట ప్రభుత్వాలు వైఖరివలన యువతకు ఎలాంటి ఉద్యోగ ఉపాదీ కల్పించకపొవడం వలన లక్షాలాదీ మంది యువకులు తమ ప్రాణాలకు తెగించి లారీ డ్రైవర్లు గా, అటొ, ట్రాక్టర్, కారు, డి సి యం, లాంటి వాహనాలమీదా, డ్రైవర్లు గా జీవనం కొనసాగిస్తున్నారు, ముఖ్యంగా రవాణరంగానికి సంబందించిన డ్రైవర్ల గొస చెప్పనలవి కాదు, డ్రైవరు వృత్తి అంటే మృత్యువుతొ చెలగాటం, తను డ్యూటికి బయలుదేరితే ఇంటికి ప్రాణాలతో తిరిగి వస్తాడనే గ్యారంటీ లేనిదే డ్రైవరు వృత్తి, ఎంతొ ఓర్పుతొ నెర్పుతొ కంటిమీదా రెప్పవాలకుండా, క్షణమొక యుగంలా బిక్కు బిక్కుమంటు తనకుటుంబ పొషనకొసం, రొడ్లవెంట ప్రమాదాలు జరగకుండా అనుక్షణం, అప్రమత్తం తొ అవసరమైతే తప్పని సరి పరిస్తిలొ తనప్రాణాలను సైతం ఫలంగాపెట్టి ఇతరుల ప్రాణాలను కాపాడే వాడే డ్రైవరు, రొడ్లమీదా చిన్న చిన్న ప్రాణులు కుక్కలు కొళ్లు పశువుల ప్రాణాలకాపాడుటకు కొరుకు తమప్రాణాలను త్యాగం చేసిన వారు, లేదా దీర్ఘకాలంగా అంగవైకల్యము చెందిన అబాగ్యజీవులెందరొ, దేశంలొ ని ప్రజలకు అన్నం పెట్టేవాడు రైతు అయితే, ఈనాడు సరుకు రవాణా కాశ్మీర్ నుండి కన్యాకుమారి వరకు అగర్తాలనుండి. అంకొల వరకు దేశంలొ ఎక్కడికి అంటే అక్కడకు సరకురవాణచేయడంలొ డ్రైవర్లది ముఖ్యపాత్ర, ఒక పక్క వచ్చిరానీ బాష, రాష్ట్రం రాష్ట్రంలో ఏక్కడైనా లెదా ఇతరుల నిర్లక్ష్యం వలన చిన్న చిన్న ప్రమాదాలు జరిగిన ముందుగా డ్రైవర్ల నే దొషులుగా చేసి శిక్షించడం కొకొల్లలు, ఈ లాంటి ఘటనలు సొంతరాష్టం లేదా జిల్లాలోనే మాములు, అదే బయిట బాషేతర ప్రాంతంలో అయితే పరిస్తితి వేరే రకం, రాష్ట్ర లమద్యవైరుద్యాలు, వలన నిరంతరం. డ్రైవర్లమీదా నిరంతరం జరుగుతున్నదాడులు కొకొల్లలు, మరొపక్క దారీదొపిడీలవలన, తాగుబోతులు,అరాచకమూకాల ఆగడాలు వలన చనిపొయినవారు, అంగవైకల్యము చెందినవారెందరొ, రవాణా వాహనాల మీదా కొట్లాది రూపాయలు వసూలు చేసి, డ్రైవర్లర రక్షణ కోసం ఒక్క రూపాయ ఖర్చు చేసినట్లు లేదు, ప్రమాదంలో చనిపొయిన డ్రైవరు కుటుంబాన్ని అదుకున్నది లేదు, పగలురాత్రులు లారీలు నడిపి కనీసం ఒకగంటా సేపు విశ్రాంతి తీసుకునే అవకాశమేలేదు, జాతీయ రాష్టాల రహదారులవేంట వాహానాలను నిలుపుదల చెసేందుకు, ఎక్కడా పార్కింగ్ లేదు, మరొపక్క పొలీసు అర్ టీ ఓ ల వేధింపులు మరొపక్క దొపిడి దొంగల బీభత్సం రొడ్లవెంట బడాబడా హొటల్ రెస్టారెంట్లకు మాత్రము విలాసవంతమైన హొటల్ పార్కింగ్ లు, ఏర్పాటు చేసి నిరంతరం మద్యం ఇతర మత్తుపదార్ధాలు అమ్మకానికి అవకాశం కల్పించి, పెట్టుబడిదారులకు అదికలాబాలు సూపించి, పైగా డ్రైవర్లు ను తాగుబొతులుగా ముద్రవెస్తున్నారు, అత్యవసర సేవలో ప్రాణాలకు తెగించి ప్రాణాలు కాపాడే వాడు డ్రైవరు. దేశంలొ అన్నీ రంగాల్లో సేవలు అందించే దాంట్లొ డ్రైవర్లు దే కీలక పాత్ర.

ఈలాంటీ త్యాగలతొ కూడిన డ్రైవర్ల పె 106/2 హిట్ & రన్ వే చట్టాన్ని అమలు చెయ్యడం దుర్మార్గమైనది, దీన్నీ తక్షణమే ఉపసహరించుకొవాలి, డ్రైవర్లు కు ప్రాణాంతకమైన 106/2 హిట్ & రన్ వే చట్టం రద్దుకై అన్ని కార్మీక సంఘాలు, రాజకీయపార్టీలు, లారీల యజమానసంఘాలతొ పాటు అన్నీ కాల రవాణా వాహణదారుల సంఘాలు జాతీయ స్థాయిలో ఉద్యమించాలీ, 106/2/హిట్ & రన్ వే చట్టంవలన జరుగు ప్రమాదంను. అన్ని రంగాల్లో సేవలు చేసే డ్రైవర్లు కు సదస్సు లు గ్రూపు మీటింగ్ ద్వార చైతన్య పరుస్తు, జాతీయస్థాయి లొ డ్రైవర్లు సిద్దం కావాలి.

## ఇంద్రవెల్లి.. రేవంత్ ప్రచారం

ఆ మేరకు శ్రేణులను సమాయత్తం చేయాలని అన్నారు. ముఖ్యంగా ఐదు జిల్లా నేతలతో సుదీర్ఘ మంతనాలు చేశారు. ఆదిలాబాద్, మెదక్, హైదరాబాద్, నిజామాబాద్, మహబూబ్నగర్ జిల్లా నేతలతో సమావేశమైన రేవంత్ రెడ్డి టార్గెట్ ఫిక్స్ చేశారు. తాను కూడా 26 తర్వాత జిల్లా పర్యటనలకు వస్తానని పేర్కొన్నారు. తొలి పర్యటన ఆదిలాబాద్ జిల్లా నుంచి మొదలు కానుంది. ఆదిలాబాద్ జిల్లా ఇంద్రవెల్లిలో తొలి బహిరంగ సభతో లోక్సభ ఎన్నికల ప్రచారాన్ని రేవంత్ రెడ్డి స్టార్ట్ చేయనున్నారు. అక్కడే అమరవీరుల స్మారక స్మృతి వనం ఏర్పాటుకు శంకుస్థాపన చేయనున్నారు. సీఎంగా బాధ్యతలు చేపట్టిన తర్వాత రేవంత్ రెడ్డి పాల్గొనే తొలి బహిరంగ సభ ఇంద్రవెల్లి సభే అవుతుంది. అందుకే నేతలు కూడా విస్తృత ఏర్పాటు చేయడానికి సన్నద్ధమవుతున్నారు. గత ప్రభుత్వంలో ఎదురైన అనుభవాలను దృష్టిలో పెట్టుకొని మరో కీలక నిర్ణయం తీసుకున్నారు సీఎం రేవంత్ రెడ్డి. కచ్చితంగా ఎమ్మెల్యేలకు అందుబాటులో ఉండేలా తన షెడ్యూల్ను మార్చుకున్నారు. జనవరి 26 తర్వాత ఎమ్మెల్యేలకు అందుబాటులో ఉంటానని నేతలు చెప్పారు. వారానికి మూడు రోజుల పాటు ఎమ్మెల్యేలకు అందుబాటులో ఉండబోతున్నట్టు తెలిపారు. సాయంత్ర నాలుగు గంటల నుంచి ఆరు గంటల వరకు ఎమ్మెల్యేతో సమావేశమై వారి సమస్యలు, వారి నియోజకవర్గ సమస్యలు తెలుసుకుంటానని రేవంత్ వివరించారు .

## బరిలో కవిత ఉంటారా.. లేదా...

పాటిల్ కు ఈ సారి టిక్కెట్ లేదని సంకేతాలు ఇచ్చారని బీఆర్ఎస్ లో చెప్పుకున్నారు. ఇప్పుడు సోమవారం రోజు నిజామాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నిజామాబాద్ ఎంపీ స్థానం నుంచి కవిత పోటీ చేస్తారని ఖచ్చితంగా చెప్పలేదు. దీంతో ఈ సారి ఎంపీగా కవిత బరిలోకి దిగుతారా లేదా అన్నదానిపై సస్పెన్స్ ప్రారంభమయింది. నిజామాబాద్ నియోజకవర్గం నంచి కవిత ఓ సారి ఎంపీగా గెలిచారు. గత ఎన్నికల్లో పరాజయం పాలయ్యారు. మళ్లీ నిజామాబాద్ ఎంపీ స్థానం నుంచే బరిలోకి దిగేందుకు ఆమె సన్నాహాలు చేసుకుంటున్నారు. ఆ నియోజకవర్గ పరిధిలోని అసెంబ్లీ స్థానాల బాధ్యతనూ తీసుకున్నారు. అయితే మొత్తం ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలకు గాను మూడు స్థానాల్లో మాత్రమే బీఆర్ఎస్ గెలిచింది. రెండు చోట్ల బీజేపీ, రెండు చోట్ల కాంగ్రెస్ అభ్యర్థులు విజయం సాధించారు. దీంతో అక్కడ బీఆర్ఎస్కు ఎదురుగాలి వీచినట్లయింది. అయినా లోక్ సభ ఎన్నికల్లో కవితకు పూర్తి స్థాయిలో మద్దతుగా ప్రజలు ఉంటారని ఆమె అక్కడి నుంచే పోటీ చేస్తారని అనుకుంటున్నారు. అయితే హఠాత్తుగా నిజామాబాద్ లోక్ సభ నియోజకవర్గ సమీక్షలో కవిత పోటీపై ఎలాంటి ప్రకటన చేయలేదు. దీంతో ఆమె పోటీకి వెనుకడుగు వేస్తున్నట్లుగా చెబుతున్నారు. నిజామాబాద్ నుంచి మరో బలమైన అభ్యర్థిని నిలబెట్టాలన్న ఆలోచనలో బీఆర్ఎస్ హైకమాండ్ ఉందని చెబుతున్నారు. కవిత నిజామాబాద్ నుంచి పోటీ చేయడం లేదా అసలు పార్లమెంట్ ఎన్నికల్లో పోటీ చేయడం లేదా అన్నదానిపై స్పష్టత లేదు. సీటు మారే అవకాశాలపైనా చర్చ జరుగుతోంది. గ్రేటర్ పరిధిలోని నియోజకవర్గాల నుంచి పోటీ చేసే అంశాన్ని కవిత పరిశీలిస్తున్నారన్న చర్చ జరుగుతోంది.నిజామాబాద్ నుంచి కవిత పోటీ చేయకపోతే.. పార్టీ క్యాడర్ కు తప్పుడు సంకేతాలు వెళ్తాయని.. బరి నుంచి పారిపోయారని విమర్శలు ఎదురవుతాయని అంటున్నారు. గతంలో నిజామాబాద్ ఎంపీ అర్వింద్ తో కవిత తీవ్రంగా పోటీపడ్డారు.


## దుమ్ము రేపుతున్న దేవర టీజర్

సినిమా కూడా పాన్ ఇండియా మూవీగా తెరకెక్కుతోంది. ఆచార్య లాంటి డిజాస్టర్ తర్వాత కొరటాల శివ దేవర సినిమాతో ఎలాగైనా హిట్ కొట్టాలన్న కసి మీద ఉన్నాడు. ఇక తాజాగా దేవర మూవీ గ్లింప్స్ను రిలీజ్ చేశారు మేకర్స్.ఈ గ్లింప్స్ సినిమా పై అంచనాలను అమాంతం పెంచేసింది. హై ఓల్టేజ్ యాక్షన్ ఎంటర్టైనర్ గా తెరకెక్కుతోన్న దేవర మూవీలో తారక్ ఓ పవర్ ఫుల్ పాత్రలో కనిపించనున్నారు. ఇక తాజాగా విడుదల చేసిన గ్లింప్స్తో తారక్ ఫ్యాన్స్ ఫుల్ ఖుష్ అవుతున్నారు. ఈ వీడియోలో తారక్ చెప్పిన డైలాగ్ ఇప్పుడు వైరల్ గా మారిందిఇదిలా ఉంటే నిన్నటి వరకు యంగ్ టైగర్ అనే ట్యాగ్ తో తారక్ ఇప్పుడు ఆ ట్యాగ్ ను మార్చుకున్నారు. దేవర సినిమా టైటిల్ లో ఎన్టీఆర్ ట్యాగ్ మారింది. "మేన్ ఆఫ్ మాసెస్ ఎన్టీఆర్" అనే ట్యాగ్ తో రానున్నారు తారక్. ఈ పవర్ ఫుల్ ట్యాగ్ అభిమానులకు ఫుల్ కిక్ ఇచ్చిందనే చెప్పాలి. ఇక దేవర సినిమాలో బాలీవుడ్ హీరోయిన్ జాన్వీ కపూర్ హీరోయిన్ గా నటిస్తుంది. అలాగే సైఫ్ అలీ ఖాన్ ఈ సినిమాలో విలన్ గా నటిస్తున్నారు. ఈ సినిమాకు అనిరుధ్ సంగీతం అందిస్తున్నాడు. ఈ సినిమాతో తారక్ మరో బ్లాక్ బస్టర్ హిట్ హిట్టడం ఖాయం అంటున్నారు అభిమానులు.

# జీతాల కోసం మున్సిపల్ కార్యాలయం ముందు ధర్నా

జయభేరి, ఇల్లందు :

ఇల్లందు మున్సిపల్ కార్మికుల పెండింగ్ జీతాలు ఇవ్వాలని కోరుతూ మంగళవారం ఐఎఫ్ టియు సిఐటియు ఆధ్వర్యంలో కార్మికులు విధులు బహిష్కరించి మున్సిపల్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు అనంతరం కమిషనర్ నవీన్ తో జరిగిన చర్చలలో ఐఎఫ్టియు జిల్లా అధ్యక్ష కార్యదర్శిలు ఆర్ మధుసూదన్ రెడ్డి షేక్ యాకుబ్ షావలి సిఐటియు ఇల్లందు నియోజకవర్గ కన్వీనర్ ఎస్ఏ నభి తాళ్లూరి కృష్ణ. ప్రజాపంద జిల్లా నాయకులు ఆర్ బోస్ సిపిఎం మండల కార్యదర్శి ఆలేటికిరణ్ చర్చలు జరిపారు. మూడు నెలల జీతాలు పెండింగ్లో ఉండడం వలన కార్మికులు ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారని జీతాలు ఇచ్చేవరకు ధర్నా



విరమించేది లేదని భీష్మించుకుని కూర్చున్నారు కమిషనర్ ఒక జీతం ఇప్పుడు చెల్లిస్తానని రెండవ జీతం జనవరి 20 తారీకు వరకు చెల్లిస్తానని ధర్నా విరమించాలని కోరగా హామీ ఇవ్వడంతో కార్మికులు శాంతించారు. జీతాల కోసం ప్రతిసారి కార్మికులు ఆందోళన చేస్తేనే తప్ప జీతాలు వచ్చే పరిస్థితి లేదని నాయకులు కమిషనర్ ని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ అంకుశావలి అకౌంటెంట్ శ్రీనివాసరెడ్డి, సిహెచ్ కుమార్, చుక్క రామచందర్, బోయపోతుల వెంకన్న, భారతి ఉమా, వేణు, సంజీవ్, సంధ్య, మైబురెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి సంస్థ మనుగడ..
# కార్మికుల సంక్షేమమే లక్ష్యం

- నూతన భూగర్భ గనుల ఏర్పాటుకు ప్రాధాన్యత ఇస్తాం
- కార్మికులు అప్పగించిన భాద్యతను విస్మరించంబొం.
- విస్తృత స్థాయి కౌన్సిల్ సమావేశంలో వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య

**జయభేరి, ఇల్లందు :**

సింగరేణి సంస్థ పరిరక్షణ, మనుగడ, కార్మికుల సంక్షేమమే లక్ష్యంతోసింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) పని చేస్తుందని రాష్ట్ర అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య స్పష్టం చేశారు. మంగళవారం విఠల్ రావుభవన్ లో జరిగిన విస్తృత స్థాయి కౌన్సిల్ సమావేశంలో అయన పాల్గొని మాట్లాడారు. కార్మికుల పక్షాన ఉండి, కార్మికులు, సంస్థ కోసం పోరాడే సంఘం ఏఐటీయూసీ మాత్రమేనని కార్మికులు గుర్తించారని అన్నారు. ప్రస్తుత, గత సర్కారు సంఘాలను బుద్ధి చెప్పి సింగరేణి, కార్మికుల మనుగడను కాపాడే సంఘానికి కార్మికులు పట్టం కట్టారని, వారి నమ్మకానికి అనుగుణంగా పనిచేస్తామని అన్నారు. నూతన భూగర్భ గనులు ఏర్పాటుకు ప్రాధాన్యత ఇస్తామని, కార్మిక హక్కులను కాపాడతామని అన్నారు. ఎన్నికల సమయంలో కార్మికుల ఇచ్చిన హామీలను పూర్తి స్థాయిలో అమలు చేయిస్తామని అన్నారు. బొగ్గు బావులను వేలం వేయించే విధానానికి స్వస్తి పలికే విధంగా పాలకులపై వత్తిడి తెస్తామని, ఈ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం తమ గుర్తింపు సంఘానికి సహకరించాలని అందించాలని కోరారు. ఏఐటీయూసీని గుర్తింపు సంఘంగా గెలిపించిన కార్మికవర్గానికి అయన కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్ కుమార్ మాట్లాడుతూ.. ఇల్లందు ఏరియాలొ మందు, విందులు ఏరవేసి ఓటుకు నోట్లు పంచి అనైతికంగా గేలిచిన సంఘం ఐన్టీయుసి అని అన్నారు. కార్మికులు ఎఐటియుసి ని ఆదరించారని 264 ఓట్లు వేసినారని నైతికంగా ఇల్లందు లొ ఎఐటియుసి గేలిచింది అని అన్నారు కార్మికులు యూనియన్ పై విశ్వాసం తొ ఓట్లు వేసి గుర్తింపు సంఘగా గేలిపించారు వారి విశ్వాసాన్ని వంము చేయకుండా సమస్యలపై రాజీలేని పొరాటాలు నిర్మించి హక్కులు సాదించేదిశగా ఎఐటియుసి పినిచేస్తుందని తెలిపారు. రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శి మిరియాల రంగయ్య మాట్లాడుతూ.. సింగరేణి కార్మికుల సమస్యలపై భవిష్యత్ లొ జరిగే పోరాటాలలో కార్మక వర్గం కలిసి రిలయన్స్ వాలని పిలుపు ఇచ్చారు. ఈ సమావేశంలో వివిధ యూనియన్ నుంచి ఆపరేటర్ లు యూనియన్ లొ చేరినారు వారికి సీతారామ్య కండువా కప్పి ఆహ్వానించారు డిప్యూటీ ప్రధాన కార్యదర్శి కె సారయ్య, బ్రాంచి కార్యదర్శి ఎండి నజీర్ అహ్మద్, ఉపాధ్యక్షులు దాసరి రాజారామ్, సహయ కార్యదర్శి కొంగర వేంకటేశ్వర్లు, టిజెఎస్ జిల్లా ఉపాధ్యక్షులు గుగులోత్ కృష్ణ, బ్రాంచి ఆర్గనైజింగ్ కార్యదర్శి కొరిమి సుందర్, ఎఐటియుసి జిల్లా కార్యదర్శి దేవరకొండ శంకర్, మైనింగ్ స్టాఫ్ కరుణ శంకర్, ఫిట్ కార్యదర్శులు మంచాల వేంకటేశ్వర్లు, బొల్లేద్దుల శ్రీనివాస్, భానోత్ బాలాజీ, దాట్ల వేంకటేశ్వర్లు, హూసేన్, శ్రీనివాస్, సమ్మయ్య, నూనె శ్రీనివాస్, దాట్ల శ్రీకాంత్, ఇంతియాజ్, శంకర్, సిద్దార్థ్, భూషణం, కీషోర్, వీరన్న, జయరాజ్, సామల శ్రీనివాస్, రవి, లక్ష్మీనర్సయ్య, గుగ్గిల్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.






# ఎనిమిది రోజులు రైల్వే గేటు మూసివేత

**జయభేరి, ఇల్లెందు :**

కారేపల్లి వద్ద గల రైల్వే గేటు కి మరమ్మతులు చేపడుతున్నామని రైల్వే అధికారులు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. రిపేర్ల కారణంగా ఈనెల 11 నుంచి 18 వరకు ఎనిమిది రోజులు 2కెకె రైల్వే గేటు ని మూసి వేయడం జరుగుతుందని తెలిపారు. ఖమ్మం నుండి ఇల్లందు వెళ్ళే ప్రయాణికులు, ఇల్లందు నుండి ఖమ్మం వెళ్ళే ప్రయాణికులు వయా గాంధీపురం నుండి వెళ్ళాలని రైల్వే అధికారులు విజ్ఞప్తి చేశారు.

# అక్షింతల పంపిణీ



**జయభేరి, ఇల్లందు :**

ఆర్ అండ్ ఆర్ కాలనీ 12వ వార్డ్ కొత్త కాలనీ నందు రాఘవరపు రాకేష్ ఆధ్వర్యంలో లో వారి మిత్ర బృందం జై గణేష్ యూత్ సభ్యులు అయోధ్య రాముడి యొక్క అక్షింతల పంపిణి కార్యక్రమం ఇంటింటికి నిర్వహించడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో కాలనీ మహిళలు మరియు పెద్దలు పాల్గొనడం జరిగింది. ఈ మేరకు రాకేష్ మాట్లాడుతూ అయోధ్య రాముడి అక్షింతలు పంపిణీ చేయడం చాలా అదృష్టంగా భావిస్తున్నట్లు ఆయన తెలిపారు.

# సోషల్ మీడియా పట్ల అప్రమత్తంగా ఉండాలి




**జయభేరి, ఇల్లందు :**

సోషల్ మీడియాలో వాట్సాప్, ఫేస్ బుక్ లలో రాజకీయంగా వ్యక్తిగతంగా పరుష పదజాలంతో దూషించడం వల్ల ఏదైనా అలజడులు సృష్టించి ప్రజలకు ఇబ్బంది కలిగించినట్లయితే అందుకు కారణమైన వారందరిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని సీఐ ఇంద్రసేనారెడ్డి తెలిపారు. పదేపదే ఎవరైనా అలవాటుగా నేరాలు చేసినట్లయితే వారిపై రౌడీషీట్ , పిడి యాక్ట్ నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామని సీఐ ఇంద్రసేనారెడ్డి ,ఎస్సై రమణారెడ్డి తెలిపారు.

# బావిలో పడి యువకుడుమృతి

**జయభేరి, మేడ్చల్**

మేడ్చల్ జిల్లా ఘట్ కేసర్ పోలీస్ స్టేషన్ పరిధి కొండాపూర్ గ్రామంలో ఓర్సు రమేష్(26) అనే యువకుడు అనుమానస్పదస్థితిలో మృతి చెందాడు.మృతుడు ఆటో నడుపుతూ జీవనం సాగిస్తున్నాడు. గత మూడు రోజుల క్రితం ఇంట్లో నుండి వెళ్లిన రమేష్, గ్రామానికి సమీపంలోని బావిలో విగత జీవిగా కనిపించాడు. మృతిపై బంధువులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. సంఘటన స్థలానికి చేరుకున్న ఘట్ కేసర్ పోలీసులు, దర్యాప్తు చేస్తున్నారు..

# కేంద్ర ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

**జయభేరి, ఇల్లందు :**




వికసిత్ భారత్ సంకల్పయాత్ర కార్యక్రమం లో భాగం గా మంగళవారం చల్ల సముద్రం గ్రామపంచాయతీ ఆవరణలో ప్రజా ప్రచార రదం ద్వారా కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరించడం జరిగింది. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ పథకాలు మారుమూల గ్రామాలు ,అన్గారిన వర్గాల వరకు తెలియటం లేదు. అందుకు పథకాల ఉద్దేశము లక్ష్యాలను గ్రామాలలో పట్టణాలలో ప్రజలను భాగస్వాములు చేయుట కొరకు ఐఈసి, ఆడియో వీడియో ద్వారా అవగాహన కల్పించడం చేస్తున్నాము కేంద్ర పథకాలు పీఎం కిసాన్, ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన, కిసాన్ క్రెడిట్ కార్డులు, నారి శక్తి, ఉజ్వల్ యోజన ద్వారా గ్యాస్ సిలిండర్లు ఇవ్వడం, ప్రధానమంత్రి ఆవాస్ యోజన ఇండ్ల మంజూరు, స్వచ్ఛ భారత్ మిషన్, ఆయుష్మాన్ భారత్ ప్రపంచంలోనే అత్యంత భారీ ఆరోగ్య బీమా పథకం, ఆస్పత్రి మౌలిక సదుపాయాలు విస్తరణ, మహిళలకు చిన్న పిల్లలకు పౌష్టికాహారం, సి హెచ్ సి వ్యవసాయ యంత్ర పరికరాలకు 25% గ్రాంట్, పిఎమ్ఎఫ్ఎం ఈ 30% యూనిట్లకు గ్రాంట్, స్టార్ట్ అప్ విలేజ్ ఎంటర్ప్రైజెస్, పిఎంకే, ఎస్ వై ఇన్సూరెన్స్ పథకాలైన పీఎం జేజేబివై, అటల్ పెన్షన్ బీమా యోజన, పిఎం సురక్ష బీమా యోజన, పీఎం జీవిత బీమా యోజన పథకం తదితర ఇన్సూరెన్స్ కార్యక్రమాలను వివిధ శాఖల ద్వారా వివరించడం జరిగింది. ప్రజా ప్రతినిధులు సంఘ సభ్యులకు, గ్రామ ప్రజలకు, యువకులకు, రైతులకు, మహిళా స్వయం సహాయక సంఘ సభ్యులకు గ్రామ పెద్దలకు అందరికీ ప్రసార రథం ద్వారా ఐఇసి ఆడియో వీడియో ద్వారా అవగాహన కల్పిస్తూ వికసిత్ భారత్ సంకల్ప క్యాలెండర్, డైరీ ఆవిష్కరణ కార్యక్రమం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సర్పంచ్ తాటి చుక్కమ్మ, నోడల్ ఆఫీసర్ ఎస్బిఐ ముకుందాపురం ఏసీబీ బ్రాంచ్ మేనేజర్ మంజులదేవి, పి హెచ్ సి డాక్టర్, ఏపీఎం దుర్గారావు, గ్రామ పంచాయతీ కార్యదర్శి, సీసీ భూలక్ష్మి, గ్రామ సంఘ సహాయకులు విజయలక్ష్మి, రవళి మండల సమైక్య ఓబి సౌజన్య,హెల్త్ డిపార్ట్మెంట్, ఐసిడిఎస్, హెచ్.పీ గ్యాస్ వారు వివిధ డిపార్ట్మెంట్ వార్డు మెంబర్లు. వివిధ డిపార్ట్మెంట్ సంబంధించిన వారు మహిళా స్వయం సహాయక సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.




# ఇసుక మాఫియా హల్చల్

- అటవీ శాఖ అధికారుల కారును వెనకనుంచి ఢీ కొట్టి... వెళ్లేందుకు యత్నించిన ఇసుక ట్రాక్టర్లు... అటవీశాఖ సిబ్బందికి తప్పిన ప్రమాదం

**జయభేరి, ఇల్లందు :**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లందు అటవీశాఖ రేంజ్ పరిధిలో కొన్నాళ్లుగా ట్రాక్టర్ల ద్వారా టేకులపల్లి మండలం మీదుగా ఇల్లందు ప్రాంతానికి రాత్రి వేళల్లో యదేచ్చగా కొనసాగుతున్న ఇసుక అక్రమ రవణాకు అడ్డుకట్ట వేసేందుకు అటవీ శాఖ అధికారులు ప్రణాళిక రూపొందించి ఇల్లందు సబ్ డివిజన్ పరిధిలోని రోజుకొక ఎఫ్ ఆర్ ఓ, తమ సిబ్బందితో రాత్రి వేళలో నిఘా ఉంచారు. అటవీశాఖ అధికారుల వాహనాలను పసిగడుతుండడంతో ప్రైవేటు వాహనాల్లో అటవీశాఖ అధికారులు నిఘాను తీవ్రతరం చేశారు. ఈ క్రమంలో టేకులపల్లి మండలం సాయన్నపల్లి ప్రాంతంలో... రెండు ఇసుక ట్రాక్టర్ల వస్తున్న క్రమంలో ఇన్నోవా కారుతో ఒక ఎఫ్. ఆర్.ఓ నలుగురు సిబ్బంది కలిసి అడ్డుకునేందుకు ప్రయత్నించగా అది గమనించిన ట్రాక్టర్ డ్రైవర్లు ఇన్నోవా కారును ఢీ కొట్టి ఇసుక ట్రాక్టర్లతో ముందుకు వెళ్లేందుకు ప్రయత్నించారు. ఈ ఘటనలో అటవీశాఖ అధికారులకు ప్రమాదం తప్పగా... ఇన్నోవా కారు దెబ్బతింది... అప్రమత్తమైన అటవీశాఖ అధికారులు రెండు ఇసుక ట్రాక్టర్లు పట్టుకొని ఇల్లందు అటవీశాఖ డిపో కి తరలించారు.






# రోడ్డు ప్రమాదాల నివారణకై టేకులపల్లి పోలీసుల స్పెషల్ డ్రైవ్

**జయభేరి, ఇల్లందు :**

రోడ్డు ప్రమాదాలు నివారించుటకు టేకులపల్లి మండలంలోని గ్రామాలలో ట్రాక్టర్లు కలిగిన యాజమానులందరూ వారి యొక్క ట్రాక్టర్ ట్రాలీ మరియు ఇంజన్లను రాత్రి సమయంలో గుర్తించే విధంగా రేడియం స్టిక్కర్లు ఏర్పాటు చేసుకోవాలని మంగళవారం సీఐ ఇంద్రసేనారెడ్డి ఎస్ఐ రమణారెడ్డి టేకులపల్లి లోని ట్రాక్టర్లకు ఉచితంగా రేడియం స్టిక్కర్లు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ప్రమాదాల నివారణలో ప్రజల సహకారం ఎంతో అవసరమని సిఐ తెలిపారు రేడియం స్టిక్కర్లేనివారు అందరూ ఏర్పాటు చేసుకోవాలని కోరారు



# జిల్లా కలెక్టర్ ను కలిసిన సురేష్ నాయక్

**జయభేరి, మహబూబాబాద్ :**

మంగళవారం మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ ని మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలియజేసిన యూత్ కాంగ్రెస్ నాయకులు అల్ ఇండియా ట్రైబల్ జేఏసీ తెలంగాణా రాష్ట్ర అధ్యక్షులు సురేష్ నాయక్ ఈ మేరకు సురేష్ నాయక్ మాట్లాడుతూ.. నూతన కలెక్టర్ గా నియమితులైన సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేస్తూ గిరిజన జిల్లా మారుమూల ప్రాంత అభివృద్ధి కోరకు ప్రత్యేకంగ చొరవ తీసుకోని గిరిజన జిల్లా అయిన మహబూబాబాద్ ను అన్ని రంగాల్లో అభివృద్ధి చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి బాలునాయక్ కురవి మండల యువజన కాంగ్రెస్ నాయకులు సిలువేరు అనిల్ పాల్గొన్నారు.




# బాలాజీ నగర్ లో ముగ్గుల పోటీలు

**జయభేరి, ఇల్లందు :**

ఇల్లందు మండలం బాలాజీ నగర్ పంచాయతీలో మకర సంక్రాంతి సందర్భంగా ఐద్వా ఆధ్వర్యంలో ముగ్గుల పోటీ నిర్వహించారు. ఈ ముగ్గుల పోటీకి బాలాజీ నగర్ మహిళలు అధిక సంఖ్యలో ముగ్గుల పోటీలు మరియు మ్యూజిక్ చైర్స్ పోటీలో పాల్గొన్నారు. ముగ్గుల పోటీల్లో గెలుపొందిన ఫస్ట్. సెకండ్. థర్డ్ ప్రైజ్లతో పాటు బహుమతులు ప్రతి ఒక్కరికి అందజేశారు. ఈ కార్యక్రమంలో ఐద్వా అధ్యక్షులు టి పద్మ, ఐద్వా జిల్లా సెక్రెటరీ ఎం జ్యోతి, బాలాజీ నగర్ సర్పంచ్ పాయం స్వాతి, ఇల్లందు మండల సెక్రెటరీ ఎ సంధ్య, జయమునిషా, ఎం లక్ష్మి, వంగూరి నాగమ్మ, జెర్రిపోతుల శాంతమ్మ, కుమారి, కాంతమ్మ, కే వెంకటమ్మ, పి లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# అయోధ్య నిర్మాణంతో ఎల్ అండ్ టీ దిశ

రామ మందిర నిర్మాణం సహకారం అయింది. రాముడు జన్మించిన భూమిలో రాముడికి ఒక కోవెల నిర్మితమైంది. ప్రపంచమే అబ్బురపడే విధంగా ఈ రామ మందిర నిర్మాణం జరిగింది. పూర్తి భారతీయ వాస్తు కళ శిల్పరీతులతో ఈ మందిర నిర్మాణం పూర్తయింది. అయితే ఈ మందిర నిర్మాణానికి సంబంధించి ఇప్పుడు ఒక ఆసక్తికర విషయం సోషల్ మీడియాలో చర్చనీయాంశంగా మారింది.రామ మందిరాన్ని దేశంలోనే అతిపెద్ద నిర్మాణ సంస్థ ఎల్ అండ్ టి నిర్మిస్తోంది. తెలంగాణలోని ప్రఖ్యాత సైబరాబాద్ ఐటీ టవర్స్ ను ఈ సంస్థ నిర్మించింది. తెలంగాణ రాష్ట్రంలో పలు ప్రాజెక్టులను కూడా ఈ సంస్థ పూర్తి చేసింది. ఢిల్లీలోని లోటస్ టెంపుల్, గుజరాత్ రాష్ట్రం అహ్మదాబాద్ లోని స్టాచ్యూ ఆఫ్ యూనిటీ.. వంటి ప్రతిష్టాత్మక ప్రాజెక్టులను ఈ సంస్థ పూర్తి చేసింది. లార్సెన్ & టుబ్రో( ఎల్ అండ్ టీ) దేశంలోనే 4 లక్షల కోట్ల విలువైన పనుల ఆర్డర్ బుక్ తో అతిపెద్ద కంపెనీగా కూడా నిలిచింది. అయితే 2020 ఆగస్టు ఐదున ఈ రామ మందిరం నిర్మాణానికి భూమి పూజ చేశారు. ఎప్పుడైతే భూమి పూజ పూర్తయిందో.. ఈ నిర్మాణ బాధ్యతలను రామమందిర నిర్మాణ ట్రస్ట్ ఎల్ అండ్ టీ కి అప్పగించింది. ఇక ఎప్పుడైతే ఈ బాధ్యతలను ఆ కంపెనీ తీసుకుందో అప్పటినుంచి ఇప్పటివరకు ఎల్ అండ్ టీ షేర్లు 270 శాతం వరకు రాబడిని ఇచ్చాయని ఆ సంస్థ వర్గాలు. ఆగస్టు 5 2020లో ఈ కంపెనీకి సంబంధించిన షేర్ ధర 934 రూపాయలుగా ఉండేది. జనవరి 4 2024కి కంపెనీ షేర్ ధర ఏకంగా 3452 రూపాయల రికార్డు స్థాయిలో ట్రేడ్ అవడం విశేషం.లార్సెన్ & టుబ్రో (ఎల్ అండ్ టీ) కంపెనీ షేర్ ధరలు పెట్టుబడిదారులకు తిరుగులేని లాభాలను అందించాయి. ప్రపంచవ్యాప్తంగా ఆర్థిక మందగమనం ఉన్న నేపథ్యంలో.. పెద్ద కంపెనీలు నిరాశాజనకమైన ఫలితాలను నమోదు చేశాయి.

## రామమందిరం నమూనా..

22న అయోధ్యలో జరగనున్న రామమందిర ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని అమెరికాలోని న్యూయార్క్ నగరంలోని టైమ్స్ స్క్వేర్లో ప్రత్యక్ష ప్రసారం చేయనున్నట్లు సంబంధిత వర్గాలు తెలిపాయి. రామ్ లల్లా ప్రాణ ప్రతిష్ట ఫంక్షన్ ను లైవ్ టెలికాస్ట్ చేయనున్నామని చెప్పారు. విదేశాల్లోని భారత రాయబార కార్యాలయాల్లో ఈ కార్యక్రమాన్ని ప్రత్యక్ష ప్రసారం చేయనున్నట్టు సమాచారం.రామ్ లల్లా ప్రాణ ప్రతిష్ట తర్వాత భారతదేశం, రామభక్తులను ఉద్దేశించి ప్రధాని మోడీ ప్రసంగించనున్నారు. దేశంలోని గ్రామ స్థాయిలో కూడా అయోధ్య ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని ప్రత్యక్ష ప్రసారం చేసేందుకు రామ భక్తులు ఇప్పటికే అన్ని సన్నాహాలు చేశారు. అంతేకాదు ఈ కార్యక్రమాన్ని గ్రామ స్థాయిలో ప్రసారం చేయాలని బీజేపీ పార్టీ కార్యకర్తలకు సూచించింది. ఈ కార్యక్రమానికి సంబంధించిన ఏర్పాట్లు, వేడుకలను ప్రధాని మోడీ పర్యవేక్షిస్తున్నారు. రామమందిర నిర్మాణ సమితి అధినేత నృపేంద్ర మిశ్రా మాట్లాడుతూ, రామ్లల్లా ప్రతిష్ఠ సందర్భంగా అనుసరించాల్సిన అన్ని చర్యల గురించి చెప్పారు.పాత రామ విగ్రహం, కొత్త రామ విగ్రహం రెండూ గర్భాలయంలో ప్రతిష్టించనున్నారు. పాత రామ విగ్రహాన్ని ఉత్సవ రాముడిగా పిలుస్తారు. రెండు విగ్రహాలను కొత్త రామమందిరంలో ఉంచుతామని నృపేంద్ర మిశ్రా తెలిపారు.

jayabheridaily.com
ప్రభాత జయభేరి



## నాచారం వెస్లీ స్కూల్లో మధ్యాహ్న భోజన పథకము ఆకస్మిక తనిఖీ

**జయభేరి, ఉప్పల్ :**

ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి ఈరోజు వెస్లీ స్కూల్ విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేసి విద్యార్థుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో నాచారం డివిజన్ కార్పొరేటర్ శాంతి సాయిజెన్ శేఖర్, మేకల ముత్యం రెడ్డి, సాయిజెన్ శేకర్, మల్లేష్ యాదవ్, విటల్ యాదవ్, అశ్వద్ధామ రెడ్డి, కట్ట బుచ్చన్న గౌడ్, మారయ్య బాలమణి, కామేశ్వరి లక్ష్మి, ప్రీతి రెడ్డి, భారతమ్మ, సుజాత నాయక్, గుండు రమేష్, బాలు నాయక్, స్వామి షేక్, మక్తాల శేఖర్ గౌడ్, చంద్రశేఖర్, అర్జున్, కిట్టు, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రాజలక్ష్మి, కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## కోరుకున్న కోరికలు తీర్చే తల్లి రేణుక ఎల్లమ్మ



**జయభేరి, ఉప్పల్ :**

రేణుక ఎల్లమ్మ దేవస్థానం రాఘవేంద్ర నగర్ లో ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ప్రత్యేక పూజలు చేయడం జరిగింది. ఎన్నికల ముందు ఇదే ఆలయంలో ఎన్నికల్లో విజయం సాధించాలని మొక్కుకోవడం జరిగింది. కోరుకున్నట్లుగానే ఉప్పల్ నియోజకవర్గం నుండి బ్రహ్మాండమైన మెజారిటీతో గెలిచిన సందర్భంగా మొక్కు తీర్చుకోవడానికి మంగళవారం రేణుక ఎల్లమ్మ టెంపుల్ కి రావడం జరిగింది. ఆలయ కమిటీ సభ్యులు బండారు లక్ష్మారెడ్డికి స్వాగతం పలికి సత్కారం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో నాచారం డివిజన్ కార్పొరేటర్ శాంతి సాయి జన శేఖర్, ఆలయ కమిటీ సభ్యులు సిఎస్ మల్లేష్, రామ్ రెడ్డి, సత్తయ్య, ముత్యం రెడ్డి, యాదగిరి, అశ్వద్ధామ రెడ్డి, కట్ట బుచ్చన్న గౌడ్, సంజన్న తదితరులు పాల్గొన్నారు.

## రెడ్డి సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ

- రెడ్డి సంఘం నా విజయంలో కీలకపాత్ర వహించింది



**జయభేరి, ఉప్పల్ :**

మల్లాపూర్ రెడ్డి సంఘం ఆధ్వర్యంలో క్యాలెండర్ ఆవిష్కరణ జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, మల్లాపూర్ కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి రావడం జరిగింది. లక్ష్మారెడ్డి చేతుల మీదుగా క్యాలెండర్ ఆవిష్కరించడం జరిగింది. తర్వాత ఆయన మాట్లాడుతూ.. మల్లాపూర్ రెడ్డి సంఘం నా విజయంలో కీలక పాత్ర వహించిందని సంఘం కోసం నా ఛాయా శక్తుల పని చేస్తానని సంఘం ముందుకు పోవడానికి నా వంతు కృషి చేస్తానని ఆయన తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో మల్లాపూర్ రెడ్డి సంఘం సభ్యులు దోమ శ్రీనివాస్ రెడ్డి, గుడి గోపురం ముత్యంరెడ్డి, ఆలేటి భాస్కర్ రెడ్డి, గోవర్ధన్ రెడ్డి, రామ్ రెడ్డి, తిరుపతి రెడ్డి, జనార్దన్ రెడ్డి, మల్లారెడ్డి, రజినీకాంత్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, హరినాథ్ రెడ్డి, వెంకట్ రెడ్డి, రాజిరెడ్డి, కొత్త మల్లారెడ్డి పాల్గొన్నారు.

## చిల్కానగర్ లో విస్తృతంగా పర్యటించిన కార్పొరేటర్ బన్నాల



**జయభేరి, ఉప్పల్ :**

చిల్కానగర్ డివిజన్లోని న్యూ రాంనగర్ కాలనీలో నూతనంగా వేయించిన మంచినీటి పైపులైన్ తో అస్తవ్యస్తంగా మారిన సిసి రోడ్లను కాలనీ అసోసియేషన్ సభ్యులతో కలిసి పర్యవేక్షించిన కార్పొరేటర్ బన్నాల గీతా ప్రవీణ్ పర్యటనలో అసోసియేషన్ సభ్యులు కార్పొరేటర్ కి పురాతనమైన సీవరేజ్ పైప్ లైన్లను నూతన పైపులైన్లతో మార్చాల్సిందిగా విజ్ఞప్తి చేయడం జరిగింది. వెంటనే స్పందిస్తు కార్పొరేటర్ గీతా ప్రవీణ్ జిహెచ్ఎంసి అధికారులకు పాడైపోయిన సిసి రోడ్లకు కొత్త ప్రతిపాదనలు తయారు చేయాల్సిందిగా, అదేవిధంగా నూతన సీవరేజ్ పైప్ లైన్ లా కొరకు ప్రతిపాదనలు తయారు చేయాల్సిందిగా జలమండలి అధికారులకు ఆదేశించడం జరిగింది. కార్యక్రమంలో జిహెచ్ఎంసి మరియు జలమండలి అధికారులు, పార్టీ సీనియర్ నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, ఎద్దుల కొండల రెడ్డి, ప్రధాన కార్యదర్శి కోకొండ జగన్, రామచందర్, బింగి శ్రీనివాస్, మహమూద్, ముద్దం శ్రీనివాస్, బోలెం లక్ష్మణ్, కాలనీ అసోసియేషన్ సభ్యులు వెంకటాచారి, కే రవీందర్, భాస్కర్ రెడ్డి, బాల నరసింహ, అనిల్, మల్లేష్, రుక్మారెడ్డి, శ్రీకాంత్, వినయ్, గట్టయ్య, మొదలగు వారు పాల్గొన్నారు.

# చిన్నారులకు నాణ్యమైన పౌష్టికాహారం అందించడమే లక్ష్యం

- ఐసిడిఎస్ అధికారులు

**జయభేరి, జనవరి 9:**




అంగన్ వాడి కేంద్రలను బలోపేతం చేసే దిశగా ఐసిడిఎస్ అధికారులు అడుగు ముందుకేస్తున్నారు. ఇందులోభాగంగా మేడ్చల్ జిల్లా శామిర్ పేట్ మండలం లోని పలు గ్రామాల్లోని అంగన్ వాడి కేంద్రాల్లో పౌష్టికాహారాన్ని పంపిణీ చేశారు. మండలంలోని ఉప్పర్ పల్లి, అంతాయిపల్లి, హాకింపేట, సింగాయి పల్లి గ్రామాల్లోని అంగన్ వాడి కేంద్రాల్లో ఎచ్ బిల్ సంస్థ సౌజన్యంతో చిన్నారులకు 2 జతల యూనిఫామ్ లు, పాలు, అరటిపళ్ళు పంపిణీ చేశారు.

అదేవిధంగా అంగన్ వాడి సెంటర్ లలోకి ఎల్ఈడి టివి, పిల్లలకు పాలు తాగేందుకు గాను కప్పులు, పలకలు, ప్రెషర్ కుక్కర్లు, చాపలతో పాటు అవసరమైన వస్తువులను అందచేశారు. అంగన్ వాడి కేంద్రాలకు వచ్చే చిన్నారులకు బలవర్ధకమైన ఆహారం అందించేందుకు చర్యలు తీసుకుంటామని ఐసిడిఎస్ అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ ప్రాజెక్ట్ డైరెక్టర్ కృష్ణ రెడ్డి, సిడిపిం ఉదయ శ్రీ, సూపర్ వైజర్ పద్మ, కౌన్సిలర్ పాండు, హెచ్ బిల్ ప్రొడక్షన్ జనరల్ మేనేజర్ సుధాకర్, పి. విజయలక్ష్మి, సీఎస్ఆర్ అసోసియేటర్ కృష్ణమరాజు, సిఎస్ఆర్ కో ఆర్డినేటర్ కల్పన, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.





# ఆదాయ పన్ను దాఖలు చేయడమే మార్గ నిర్దేశం

- సిపిఈ అవగాహన సదస్సులో వరంగల్ ఇన్కమ్ టాక్స్ అధికారి చక్రాధర్

**జయభేరి, వరంగల్, జనవరి 9 :**




అవసరానికి అనుగుణంగా లేని ప్రతిపాదిత పర్యవసాన నిబంధనలపై కంటిన్యూయింగ్ ప్రొఫెషనల్ ఎడ్యుకేషన్ కమిటీది ఇన్స్టిట్యూట్ ఆఫ్ చార్టర్డ్ అకౌంటెంట్స్ ఆఫ్ ఇండియా ఐసీఏఐ కంటిన్యూయింగ్ ప్రొఫెషనల్ ఎడ్యుకేషన్ కమిటీ ప్రపంచీకరణ, పెరుగుతున్న వ్యాపారం & వృత్తిపరమైన సంక్లిష్టతల కారణంగా సంభవించే మార్పులతో తమను తాము సన్నద్ధం చేసుకోవడానికి చార్టర్డ్ అకౌంటెంట్లకు అవసరమైన తగినంత అవకాశాలను అందించడానికి ముందంజలో ఉందని వరంగల్ ఇన్కంటాక్స్ అధికారి చక్రాధర్ తెలిపారు. మంగళవారం ది ఇన్స్టిట్యూట్ ఆఫ్ చార్టెడ్ అకౌంట్ వరంగల్ బ్రాంచ్ కార్యాలయంలో చైర్మన్ రాయబారపు హరికృష్ణ అధ్యక్షతన సిపిఈ సెమినార్ ను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న వరంగల్ ఇన్కమ్ టాక్స్ అధికారి చక్రధర్ మాట్లాడుతూ ఆదాయ పన్ను చెల్లింపు సందర్భంలో చార్టెడ్ అకౌంట్ లు నిబంధనలకు అనుగుణంగా ఆదాయ పన్ను దాఖలు చేస్తూ సందేహాలను నివృత్తి చేసుకొని మార్గ నిర్దేశాలను అనుసరించి ఆదాయ పన్ను చట్టాలకు లోబడి పన్ను చెల్లింపుదారులను అవగాహన కల్పించాలని తెలిపారు. అలాంటి తరుణంలో పన్ను చెల్లింపుదారుడి సంబంధించిన దాఖలాల విషయంలో నోటీసులను క్షుణ్ణంగా పరిశీలించి ఆమోదయోగ్యమైన ప్రణాళికల ను అనుసరించి వాటిని రూపొందించాలని ఈ సందర్భంగా ఆయన సూచించారు. చార్టర్డ్ అకౌంటెంట్లు వ్యాపారం, ఆర్థిక వ్యవస్థ, అభివృద్ధి చెందుతున్న అవసరాలకు అనుగుణంగా ఉండటానికి, ఐసిఏఐ దాని సభ్యులకు సత్వ ర విద్య, శిక్షణను అందించడానికి మొదటి మార్గముగా ప్రయత్నిస్తుందని అన్నారు. నిరంతర స్థిరమైన వృత్తి పరమైన అభ్యాసం నేటి మారుతున్న పోటీ వాతావ రణంలో అపారమైన ప్రాముఖ్యతను కలిగి ఉంది. ఇది సభ్యులకు వారి విద్యార్హత కంటే వారి వృత్తిపరమైన పునాది, నైపుణ్యాలు మరియు నైపుణ్యం మొదలైన వాటిని అభివృద్ధి చేయడంలో సహాయపడుతుందని తెలిపారు. ప్రొఫెషనల్ ఫీల్డ్/వర్కింగ్ ఏరియాలో కొత్త అవకాశాలను అన్వేషించడానికి ఇది వెసులుబాటు కల్పిస్తుందన్నారు. వృత్తిపరమైన విద్యను కొనసాగించడం అనేది చాలా ముఖ్యమైన మాధ్యమం దీని ద్వారా నిపుణులు తమ నైపుణ్యాలను మెరుగుపరుచుకోవచ్చు వారి జ్ఞానాన్ని విస్తృతం చేసుకోవచ్చు వారి వృత్తి పరమైన బాధ్యతలను కఠినంగా నిర్వహించేందుకు వ్యక్తిగత లక్షణాలను కూడా అభివృద్ధి చేసుకోవచ్చు. ఐసీఏఐ కంటిన్యూయింగ్ ప్రొఫెషనల్ ఎడ్యుకేషన్ కమిటీ సిపిఈసి ద్వారా నిర్మాణాత్మక ఆలోచనా ప్రక్రియతో పని చేస్తుంది. సమగ్రమైన సిపిఈ శిక్షణ కార్యక్రమాల ద్వారా సభ్యులకు సాధికారతను అందిస్తూ రూపాంతరం చెందుతుందన్నారు. ఈ కార్యక్ర మంలో వైస్ చైర్మన్ భగవాన్దాస్ ముందాడ, సెక్రటరీ సత్యనారాయణ, సీనియర్ చార్టెడ్ అకౌంట్ శ్రావణ్ కుమార్, కెవిఎన్ శిరీష్ కుమార్, సిఎ మెంబర్స్ సంధ్యారాణి, శ్రావ్య, ప్రియాంక తదితరులు పాల్గొన్నారు.




# మంచి సమాజం కోసం ముందుకు నడుద్దాం

- యూత్ ఫర్ యాంటీ కరప్షన్ క్యాలెండర్ ఆవిష్కరణ
- హైదరాబాద్ రేంజ్ డిఐజీ శ్రీనువాస్, చంచల్ గూడ జైలు సూపరిండెంట్ శివకుమార్ గౌడ్

**జయభేరి, హైదరాబాద్:**




యూత్ ఫర్ యాంటీ కరప్షన్ క్యాలెండర్ ను హైదరాబాద్ రేంజ్ జైళ్లశాఖ డిఐజీ శ్రీనువాస్, చంచల్ గూడ జైలు సూపరిండెంట్ శివకుమార్ గౌడ్ మంగళవారం వారి కార్యాలయాలలో ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ అవినీతి రహిత సమాజం కోసం యువతరాన్ని ఏకం చేసే దిశగా యూత్ ఫర్ యాంటీ కరప్షన్ ముందుకు నడవాలని వారు అన్నారు. సమాజంలో తమ వంతు బాధ్యతగా రెండు తెలుగు రాష్ట్రాలలో యూత్ ఫర్ యాంటీ కరప్షన్ సంస్థ వినూత్న కార్యక్రమాలతో ముందుకు నడవడం అభినందనీయమన్నారు. అవినీతిని ప్రశ్నించడమే కాకుండా, నిజాయితీని బ్రతికించాలనే ఆలోచనతో సమాజంలోని వివిధ రంగాల్లో పనిచేసిన, పనిచేస్తున్న అధికారులను గుర్తించి నేటి యువతరానికి పరిచయం చేయడం వల్ల, మంచి ఆలోచన గల యువత తయారవుతున్నారు. యూత్ ఫర్ యాంటీ కరప్షన్ ఫౌండర్ రాజేంద్ర పల్నాటి మాట్లాడుతూ మరిన్ని వినూత్న కార్యక్రమాలతో ముందుకు నడుస్తామని, సమాచార హక్కు చట్టంపై సామాన్యుల్లో అవగాహన కల్పిస్తామని అన్నారు. ఈ క్యాలెండర్ ఆవిష్కరణలో యూత్ ఫర్ యాంటీ కరప్షన్ సలహదారులు రాష్ట్ర కార్యదర్శి కొన్నె దేవేందర్, జాతీయ కార్గవర్గసభ్యులు కొమటి రమేశ్ బాబు, చెరుకూరి జంగయ్య తదితరులు పాల్గొన్నారు.







## షాద్ నగర్ లో ఎమ్మెల్సీ కవిత

**జయభేరి, రంగారెడ్డి**

షాద్నగర్ మీదుగా ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లాకు జాగృతి అధ్యక్షురాలు ఎమ్మెల్సీ కవిత వెళ్లారు. షాద్ నగర్ లో ఆగి ప్యారడైస్ హోటల్ లో ఛాయ్ తాగి జాగృతి సభ్యులను పలకరించారు. దేవరకద్ర మాజీ ఎమ్మెల్యే ఆళ్ల వెంకటేశ్వరావు సోదరుడు ఆళ్ళ శశి వర్ధన్ రెడ్డి గురువారం స్వర్గస్తులైన కారణంగా వారి కుటుంబాన్ని ఎమ్మెల్సీ కవిత పరామర్శించడానికి వెళ్లారు..

## కాళేశ్వరంపై విజిలెన్స్ తనిఖీలు ప్రారంభం



**జయభేరి, హైదరాబాద్**

కాళేశ్వరం పై విజిలెన్స్ విచారణ మొదలయింది. ఈఎన్సీ C మురళిదర్ రావు ఆఫీస్ లో విజిలెన్స్ అధికారుల సోదాలు జరిపారు. మేడిగడ్డ కుంగుబాటు, ఇతర ప్రాజెక్టు డాక్యుమెంట్స్ ను అధికారులు పరిశీలించారు. పది ప్రత్యేక విజిలెన్స్ బృందాలతో తనిఖీలు జరుపుతున్నారు. హైదరాబాద్ తో పాటు జిల్లా ఇరిగేషన్ కార్యాలయాల్లో సోదాలు జరుగుతున్నాయి. జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాళేశ్వరం ప్రాజెక్ట్ కార్యాలయాల్లో విజిలెన్స్ అండ్ ఫోర్స్ మెంట్ తనిఖీలు జరిగాయి. మహాదేవపూర్ లోని ఇరిగేషన్ డివిజన్ కార్యాలయంలో రికార్డులు & విలువైన పత్రాలను అధికారుల బృందం పరిశీలించింది. మెడిగడ్డ బ్యారేజీ, కన్నేపల్లి పంప్ హౌజ్ లకు సంబంధించిన కార్యాలయాల్లో అధికారుల బృందాలు తనిఖీలు చేసారు.

## రైల్వే సిబ్బంది రిలే నిరాహార దీక్షలు




**జయభేరి, సికింద్రాబాద్**

పాత పెన్షన్ విధానాన్ని అమలు చేసి, కొత్త పెన్షన్ విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ సౌత్ సెంట్రల్ రైల్వే ఎంప్లాయిస్ సంఘ్ మూడు రోజులపాటు రిలే నిరాహార దీక్షలు జరుపుతున్నారు. కేంద్ర ప్రభుత్వం తక్షణమే పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని నాంపల్లి రైల్వే స్టేషన్ లో ముందు మూడు రోజులపాటు రిలే నిరాహార దీక్షలకు సౌత్ సెంట్రల్ రైల్వే ఎంప్లాయిస్ సంఘ్ ఉద్యోగులు దిగారు.

## ప్రజలకు థర్డ్ ఫ్రంట్ వుండాలి

**జయభేరి, హైదరాబాద్**

యూనియన్ స్టేట్స్ ఆఫ్ సోషలిస్ట్ అలియాన్స్ థర్డ్ ఫ్రంట్ నిర్మాణం నూతన రాజకీయ ఆర్థిక విధానాలతో సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో నిర్వహించారు. యూనియన్ స్టేట్స్ ఆఫ్ సోషలిస్ట్ అలియాన్స్ థర్డ్ ఫ్రంట్ నిర్మాణాన్ని నూతన రాజకీయ ఆర్థిక విధానాలతో అధ్యక్షులు దేవరపల్లి మహేష్ మీడియా సమావేశంలో వివరించారు. ప్రధానంగా జాతీయస్థాయిలో ఎన్డీఏ ఇండియా కూటములు ప్రజల ఆయుష శ్రేయస్సు ఆర్థిక అభివృద్ధిని పెంపొందించే మార్గదర్శకాలను తెలియజేయకుండా, అధికారం కోసం ఎన్నికలకు సిద్ధమవుతున్న వేళ ప్రజలకు థర్డ్ ఫ్రంట్ ఉండవలసిన ఆవశ్యకతను ఆయన తెలియజేశారు. కేంద్రం చేసిన అప్పు, రాష్ట్రాలు చేసిన అప్పులతో కలుపుకొని ఇప్పటివరకు రెండు వందల ఇరవై లక్షల కోట్ల రూపాయల వరకు అప్పులు చేశాయని, వాటికి సంవత్సరానికి 16 లక్షల కోట్ల రూపాయలు వడ్డీలు కింద చెల్లిస్తున్నాయని అన్నారు. డాలర్ విలువతో పోల్చుకున్నప్పుడు మన రూపాయి విలువ 82 రూపాయలు గా ఉందని ఆయన తెలియజేశారు.

## ఓవైపు గృహప్రవేశం సన్నాహాలు

- మరోవైపు అధికారుల కూల్చివేతలు

**జయభేరి, హైదరాబాద్**

గ్రేటర్ హైదరాబాద్ పరిధి లో అక్రమ కట్టడాల పై అధికారులు కొరడా ఝులిపించారు. మొన్నటి వరకు అసెంబ్లీ ఎన్నికలు, ప్రజా పాలన బిజీ లో ఉన్న అధికారులు...ఇప్పుడు అక్రమ కట్టడాల పై దృష్టి సారించారు. శేరిలింగంపల్లి జోన్ కొండాపూర్ లో ఓవైపు గృహప్రవేశం సన్నాహాలు జరుగుతుంటే, మరోవైపు అక్రమ కట్టడం అంటూ అధికారుల కూల్చివేతలు చేయడం అందరిని ఆశ్చర్యం కు గురిచేసింది. 6 అంతస్థులు కట్టేవరకు మిన్నకుండిన అధికారులు ఇప్పుడు కూల్చివేయడం పట్ల జనాలు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. అక్రమ నిర్మాణాలు జరుగుతుంటే లంచాలకు మరిగిన అధికారులు... ఇప్పుడు కూల్చివేస్తున్నారంటు విమర్శలు వెల్లువెత్తాయి.

# జయభేరి సినిమా



## ఆమెతో పోల్చితే ఆనందమే!

'నా సామిరంగ' చిత్రం తెలుగులో తనకు మంచి బ్రేక్‌నిస్తుందని చెప్పింది కన్నడ భామ ఆషిక రంగనాథ్. నాగార్జున కథానాయకుడిగా విజయ్ బిన్ని దర్శకత్వంలో రూపొందిన ఈ చిత్రం ఈ నెల 14న ప్రేక్షకుల ముందుకురానుంది. ఈ సందర్భంగా మంగళవారం ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఆషిక రంగనాథ్ మాట్లాడుతూ 'నాగార్జున వంటి అగ్ర హీరోతో తెరను పంచుకోవడం అదృష్టంగా భావిస్తున్నా. ఈ సినిమాలో నేను పల్లెటూరి అమ్మాయి వరాలు పాత్రలో కనిపిస్తా. తను స్వతంత్ర్య భావాలు కలిగిన అమ్మాయి. సాధారణంగా గ్రామీణ నేపథ్య సినిమాల్లోని కథానాయికలు సున్నిత వ్యక్తిత్వంతో కనిపిస్తారు. కానీ వరాలు అలాంటి అమ్మాయి కాదు. తను ఓ ధిక్కార స్వభావి. సినిమా చూసిన తర్వాత 'అమ్మాయంటే ఇలాగే ఉండాలి' అనుకుంటారు. కథానుగుణంగా నాగార్జునగారికి, నాకు మధ్య మంచి రొమాంటిక్ సీన్స్ ఉంటాయి. కన్నడ, తెలుగు సంప్రదాయాలు ఒకేలా ఉంటాయి. అందుకే ఇక్కడి ఇండస్ట్రీ చాలా సౌకర్యంగా అనిపిస్తున్నది. నాకు సీనియర్ నాయిక అనుష్క అంటే చాలా ఇష్టం. నన్ను కొందరు జూనియర్ అనుష్క అని పిలుస్తుంటారు. అలాంటి గొప్ప నటితో పోల్చడం నాకు ఆనందమే (నవ్వుతూ). గ్లామర్‌తో పాటు అభినయానికి ప్రాధాన్యత ఉన్న పాత్రలను చేయాలనుకుంటున్నా. అలాగే పీరియాడిక్ ఫిల్మ్ చేయాలనుంది. ఏదో ఒకరోజు రాజమౌళిగారి సినిమాలో నటించాలని బలంగా కోరుకుంటున్నా' అని చెప్పింది.



## అందుకే సినిమాలకు విరామం!

మలయాళ భామ సంయుక్తమీనన్‌ను టాలీవుడ్‌లో అదృష్ట నాయికగా అభివర్ణిస్తారు. 'భీమ్లానాయక్'తో తెలుగులో ఎంట్రీ ఇచ్చిన ఈ సొగసరి.. అనంతరం బింబిసార, సార్, విరూపాక్ష చిత్రాలతో వరుస విజయాలను సొంతం చేసుకుంది. ఇటీవలే 'డెవిల్' చిత్రంతో ప్రేక్షకుల ముందుకొచ్చింది. తాజాగా ఈ అమ్మడి పెళ్లికి సంబంధించిన వార్తలు సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతున్నాయి. ఈ ఏడాదిలో పెళ్లిపీటలెక్కే ఆలోచనలో ఈ అమ్మడు ఉందని..అందుకే కొత్త సినిమాలను అంగీకరించడం లేదని వార్తలొస్తున్నాయి. అయితే సంయుక్తమీనన్ సన్నిహితులు మాత్రం అవన్నీ సోషల్‌మీడియాలో వస్తున్న పుకార్లు మాత్రమేనని, బిజీ షెడ్యూల్‌కు కాస్త విరామం ఇవ్వాలనే ఉద్దేశ్యంతో కొత్త ప్రాజెక్ట్‌లను అంగీకరించడం లేదని చెబుతున్నారు. ఈ పెళ్లి వార్తల్లో నిజమెంతో తెలియాలంటే ఈ భామ స్పందించాల్సిందేనని అభిమానులు కోరుకుంటున్నారు.



## ప్రియాంకా మోహన్..

న్యాచురల్ స్టార్ నాని నటించిన గ్యాంగ్‌లీడర్ సినిమాతో తెలుగు ప్రేక్షకులకు హాయ్ చెప్పింది కోలీవుడ్ భామ ప్రియాంక అరుళ్ మోహన్. తొలి సినిమాతోనే తెలుగులో సూపర్ ఫ్యాన్ ఫాలోయింగ్ సంపాదించుకుంది. ఆ తర్వాత నానితో కలిసి శ్రీకారంలో నటించింది. ఈ బ్యూటీ ప్రస్తుతం పవర్ స్టార్ పవన్‌కల్యాణ్ నటిస్తోన్న ఓజీలో ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. దీంతోపాటు ధనుష్ కాంపౌండ్ నుంచి వస్తున్న కెప్టెన్ మిల్లర్‌లో కీలక పాత్రలో నటిస్తోంది. నెట్టింట సూపర్ క్రేజ్ ఉన్న ఈ భామ తమిళనాడులో ఇన్‌కమ్ ట్యాక్స్ ఆఫీస్ సెలబ్రేషన్ ఈవెంట్‌లో పాల్గొన్నది. టాలెంటెడ్ యాక్టర్ కమ్ డైరెక్టర్ ఎస్‌జే సూర్య కూడా ఈవెంట్‌కు హాజరయ్యాడు. ఈ సందర్భంగా ఇద్దరూ కలిసి ధనుష్ ఫేవరెట్ ట్రాక్‌కు సింపుల్‌గా డ్యాన్స్ చేసి.. అందరినీ ఇంప్రెస్ చేశారు. ఇప్పుడీ వీడియో నెట్టింట వైరల్ అవుతోంది. కన్నడ సినిమాతో సిల్వర్ స్క్రీన్‌పై మెరిసిన ప్రియాంకా మోహన్ ప్రస్తుతం తెలుగు, తమిళ భాషల్లో బ్యాక్ టు బ్యాక్ సినిమాలతో ఫుల్ బిజీగా మారిపోయింది. ఈ బ్యూటీ ప్రస్తుతం నానితో రెండో ప్రాజెక్ట్ సరిపోదా శనివారం సినిమాలో నటిస్తోండగా.. షూటింగ్ దశలో ఉంది. వివేక్ ఆత్రేయ దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ చిత్రానికి సంబంధించిన షూటింగ్ ఇటీవలే హైదరాబాద్‌లో షురూ అయింది.నాని, ప్రియాంకా మోహన్ కాంబోలో వచ్చే సన్నివేశాలను చిత్రీకరిస్తుండగా.. షూటింగ్ లొకేషన్ లో తీసిన స్టిల్ ఇప్పటికే నెట్టింట వైరల్ అవుతోంది. ఈ చిత్రంలో కోలీవుడ్ స్టార్ యాక్టర్ ఎస్‌జే సూర్య కీలక పాత్రలో నటిస్తున్నాడు. యూనిక్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా తెరకెక్కుతున్న ఈ చిత్రానికి జేక్స్ బిజోయ్ సంగీతం అందిస్తున్నాడు. అంటే సుందరానికి తర్వాత నాని, వివేక్ ఆత్రేయ కాంబోలో వస్తున్న సినిమా కావడంతో ఈ మూవీపై క్యూరియాసిటీ అంచనాలు భారీగానే ఉన్నాయి.

## ఆ పాత్ర మేకప్ కోసమే రెండు గంటలు పట్టేది

'సార్.. ఒక సినిమా ఇవ్వండి.. ఒక్కఛాన్స్ ప్లీజ్.. అంటూ అజయ్‌భూపతి వెంటపడ్డాను. చిన్న చిన్న పాత్రలకు నిన్ను తీసుకోలేనని, మంచి పాత్ర వస్తే తప్పకుండా ఫోన్‌చేస్తానని మాట ఇచ్చారు. నటిగా నా పొటెన్షియల్, నా ట్యాలెంట్ ఆయనకు బాగా తెలుసు. సరైన కథ దొరికింది. దానికి తగ్గట్టు మంచి పాత్ర కుదిరింది. వెంటనే నాకు ఫోన్ వచ్చింది. ఈ సినిమా నా కెరీర్‌కే పెద్ద టర్నింగ్ పాయింట్ అవుతుందని నమ్మకంతోవున్నాను' అని పాయల్ రాజ్‌పుత్ అన్నారు. ఆమె కథానాయికగా నటించిన చిత్రం 'మంగళవారం'. అజ్మల్ అమీర్ కథానాయకుడు. అజయ్‌భూపతి దర్శకుడు. ఎం.సురేశ్‌వర్మ, స్వాతిరెడ్డి గునుపాటి నిర్మాతలు. ఈ నెల 17న పాన్ ఇండియా స్థాయిలో ఈ సినిమా విడుదల కానుంది. ఈ సందర్భంగా పాయల్ విలేకరులతో ముచ్చటించారు. 'ఇండియాలో ఇప్పటివరకూ ఇలాంటి కథ రాలేదు. నేను చేసిన శైలూ తరహా పాత్ర కూడా ఎవ్వరూ టచ్ చేయలేదు. కథపరంగా ఇది సున్నితమైన పాయింట్. నా పాత్రలో ఎన్నో ఎమోషన్స్ ఉంటాయ్. సినిమా చూశాక శైలూపై మీకు సింపతీ వస్తుంది' అని పాయల్ అన్నారు. నిజజీవితంలో అస్సలు సంబంధంలేని పాత్రను ఇందులో చేశానని, శైలు పాత్ర గెటప్‌కే రెండుగంటలు పట్టేదని, అలాగే ఆ పాత్ర నుంచి బయటకు రావడానికి ఎక్కువ సమయం పట్టేదని, పదిహేనురోజులపాటు పాత్ర నుంచి బయటకి రాలేకపోయానని పాయల్ చెప్పారు. రాజీపడని నిర్మాతలు, టాలెంటెడ్ టెక్నీషియన్స్ పనిచేసిన ఈ సినిమా తప్పకుండా ఘన విజయం సాధిస్తుందని ఈ సందర్భంగా ఆమె నమ్మకం వెలిబుచ్చారు.



Printed and Published & Owned by MOTHE RAGHU THIRUPATHI REDDY, Printed at DOLPHIN GRAPHICS, #24-88/1, L.N. Colony, IDA Uppal, Hyderabad, Medchal-Malkajgiri, telangana-500039.
Publishedat # 2-20-2/71/C, Ganesh Nagar, Uppal, Hydrebad, Medchal-Malkajgiri-500039. Editor: M. R. Thirupathi Reddy. Cell: 9391 544 889 RNI No: TELTEL12264. email: jayabherinews@gmail.com, www.jayabheridaily.com